


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA
RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 54 | 05-05-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00



## విజయ్ ఇంటి వద్ద పోలీస్ బలగాల మొహరింపు

తమిళనాడు ఎన్నికల ఫలితాల్లో టీవీకే సత్తా చాటుతోంది. దీంతో గెలుపు అవకాశాలు కనిపిస్తున్న వేళ ఆ పార్టీ అధినేత విజయ్ ఇంటి వద్ద అధికారులు భద్రత పెంచారు. భారీగా చేరుకున్న పోలీస్ బలగాలు అక్కడ మొహరించాయి. ప్రస్తుతం విజయ్ పార్టీ 100కు పైగా స్థానాల్లో ఆధిక్యంలో హవా కొనసాగిస్తోంది.



## సర్ ప్రక్రియతో ఓట్లను దొంగిలించిన బిజెపి

పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో భాజపా 190 స్థానాల్లో ముందంజలో ఉండడంతో అక్కడ బిజెపి ప్రభుత్వ ఏర్పాటు దాదాపుగా ఖాయమయ్యింది. ఈ క్రమంలో సీఎం మమతా బెనర్జీ కీలక ప్రకటన విడు దల చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో భాజపా ఓట్లను దొంగిలించిందని ఆరోపించారు.



## కేరళ కాంగ్రెస్ కార్యాలయంలో సంబరాలు

కేరళం అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ప్రస్తుతం యూడీఎఫ్ 97 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, అధికార ఎల్‌డీఎఫ్ 42 సీట్లలో లీడింగ్‌లో ఉంది.



## తెలంగాణలోనూ ఇక బిజెపి ఖాయం

ఇండియా కూటమికి ఈ ఫలితాలు చెంపపెట్టు

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు

తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ప్రజలు ఇండియా కూటమికి బుద్ధి చెప్పారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. ఈ ఫలితాలను చూస్తే తెలంగాణలోనూ భాజపా అధికారంలోకి వస్తుందనేది స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు.

# ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు



అసోం, పుదుచ్చేరిల్లో అధికారం నిలబెట్టుకున్న బిజెపి

బెంగాల్లో పాగా వేసిన బిజెపి..

మట్టి కరిచిన మమతా బెనర్జీ

కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడిఎఫ్ విజయం

తమిళనాట విజయ్ కొత్త కెరటం



ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు బిజెపికి అనుకూలంగా వచ్చాయి. అసోం, పుదుచ్చేరిలో అధికారం నిలుపుకున్న బిజెపి, బెంగాల్లోనూ విజయభేరి మోగించింది. కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడిఎఫ్ విజయం సాధించింది. తమిళనాట విజయ్ నేతృత్వంలోని టివికె అనూహ్యంగా దూసుకుని వచ్చింది. యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ తమిళనాడులో నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ హవా కొనసాగింది. డీఎంకే, అన్నాడీఎంకేను దాటి ఆధిక్యంలో కొనసాగుతోంది. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌కు గట్టి షాకిస్తూ భాజపా దూసుకెళ్లింది.

వార్త 3లో

## దేశమంతా డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం

స్థానిక వ్యతిరేకతతోనే కేరళలో కాంగ్రెస్ విజయం

కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్య



దేశమంతా ఇక డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. పశ్చిమబెంగాల్‌లో ఎన్నో అరాచకాలు జరిగాయని.. బంగ్లా చొరబాటు దారులకు దారులు మూసుకుపోయాయని సంజయ్ కుమార్ పేర్కొన్నారు. దేశం అంతా బీజేపీని కోరుకుంటోందని ఉద్ఘాటించారు. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కలలు కంటున్నారని అన్నారు. సీఎం ఎక్కడికి వెళ్తే.. అక్కడ కాంగ్రెస్‌కు ఓటమినేనని ఎద్దేవా చేశారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

కొనుగోళ్లు లేక అన్నదాతల ఆగమాగం

శనగ పంట చేతికి వచ్చినా కొనుగోళ్లు ఏవీ

సదాశివపేటలో రైతులను పరామర్శించిన కెటిఆర్

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుని చచ్చే వరకు వేధిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. శనగ పంట వచ్చి.. నెల రోజులైనా ఇప్పటి వరకు ఆ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా ఇప్పటి వరకు సరిగా ఇవ్వలేదన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో



కొనుగోలు చేస్తామని చెప్పి రైతులను ఈ ప్రభుత్వంలోని నేతలు పచ్చి మోసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఏ పంట కూడా సరిగ్గా కొనుగోలు చేయడం లేదంటూ ప్రభుత్వ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. 95 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాల్సి ఉండగా.. కేవలం 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఇప్పటికి ప్రారంభించ లేదన్నారు. ధాన్యం దళారుల పాలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కేటీఆర్ కుండ బద్దలు కొట్టారు. సీఎం కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతు బంధు వేశారని కేటీఆర్ గుర్తు చేశారు.



కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని పంటలు



## ఓఆర్ఆర్‌పై వాహనాలు నిలపడం నేరం

వాహనదారులకు కమిషనర్ సజ్జనార్ హెచ్చరిక

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. సోమవారం ఉదయం 6.00 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,50,920గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,38,340గా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,51,220గా, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,38,490గా ఉంది. రోవైపు వెండి ధరలు కూడా స్వల్పంగా తగ్గాయి. కిలోకు వంద రూపాయల మేర తగ్గుదల నమోదు చేశాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,69,900గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,64,900గా ఉంది. అలాగే చెన్నైలో కిలో వెండి ధర రూ.2,69,900గా, బెంగళూరులో రూ.2,64,900గా ఉంది.



## ఎన్నికల ఫలితాల ప్రభావం లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

# విజయ్ ఇంటి వద్ద పోలీస్ బలగాల మొహరింపు

### విజయోత్సవాల్లో విజిలస్ వేసిన కుటుంబ సభ్యులు



చెన్నై, అక్షరకలం ప్రతినిధి

తమిళనాడు ఎన్నికల ఫలితాల్లో టీవీకే సత్తా చాటుతోంది. దీంతో గెలుపు అవకాశాలు కనిపిస్తున్న వేళ ఆ పార్టీ అధినేత విజయ్ ఇంటి వద్ద అధికారులు భద్రత పెంచారు. భారీగా చేరుకున్న పోలీస్ బలగాలు అక్కడ మొహరించాయి. ప్రస్తుతం విజయ్ పార్టీ 100కు పైగా స్థానాల్లో అధిక్యంలో హవా కొనసాగిస్తోంది. ఈనేపథ్యంలో విజయ్ ఇంటి వద్దకు అభిమానులు, పార్టీ కార్యకర్తలు భారీగా వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఇతర వాహనాలను ఆయన ఇంటివైపు వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నారు. తమిళనాడులోని మొత్తం 234 స్థానాలకు తాజా ఎన్నికల కమిషన్ ట్రెండ్స్ ప్రకారం విజయ్ నేతృత్వంలోని తొలిసారి ఎన్నికల బరిలోకి దిగిన టీవీకే అనూహ్యరీతిలో రాణిస్తోంది. విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత పోటీ చేసిన మొదటి ఎన్నికల్లోనే ఈ స్థాయి ఆధిక్యాన్ని ప్రదర్శించడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.తమిళనాడు ఎన్నికల్లో టీవీకే పార్టీ హవా కొనసాగుతోంది. నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే ఆధిక్యంలో ఉంది. దీంతో విజయ్ ఇంట్లో సంబరాలు మొదలయ్యాయి. విజయ్ కుటుంబ సభ్యులు విజిల్స్ ఊదుతూ సంబరాలు చేసుకున్నారు. ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది  టీవీకే భారీ ఆధిక్యం దిశగా సాగుతుండడంతో టీవీకే నేతలు, విజయ్ అభిమానులు సంతోషంలో మునిగి తేలుతున్నారు. ప్రస్తుతానికి విజయ్ టీవీకే 105 స్థానాల ఆధిక్యంలో కొనసాగుతోంది. ఏడీఎంకే 71 సీట్లోలనూ, డీఎంకే 57 స్థానాల్లోనూ లీడింగ్‌లో ఉన్నాయి. కాగా, 234 సీట్ల తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 118 సీట్లు సాధించాల్సి ఉంటుంది. ప్రస్తుత ట్రెండ్ ప్రకారం చూస్తుంటే మెజారిటీకీ దగ్గరగా విజయ్ పార్టీ వచ్చేలా కనిపిస్తోంది. ఒకవేళ హంగ్ ఏర్పడితే ఏడీఎంకేతో కలిసి టీవీకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఏదేమైనా విజయ్ తమిళనాడు తదుపరి సీఎం అయ్యే అవకాశాలు పుష్కలంగా కనబడుతున్నాయి.

# సర్ ప్రక్రియతో ఓట్లను దొంగిలించిన బిజెపి

### సిఎం మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు

కోల్‌కతా, అక్షరకలం ప్రతినిధి

పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో భాజపా 190 స్థానాల్లో ముందంజలో ఉండడంతో అక్కడ బిజెఇప ప్రభుత్వ ఏర్పాటు దాదాపుగా ఖాయమయ్యింది.  ఈ క్రమంలో సీఎం మమతా బెనర్జీ కీలక ప్రకటన విడుదల చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో భాజపా ఓట్లను దొంగిలించిందని ఆరోపించారు. ఈ మేరకు ఆమె ఓ వీడియోను విడుదల చేశారు. 'ఏజెంట్లు, అభ్యర్థులు ఎవరూ కౌంటింగ్ కేంద్రాలను విడిచి వెళ్లొద్దని విజ్ఞప్తి చేస్తున్నా. ఇది భాజపా పథకం. మొదటి రెండు, మూడు రౌండ్లలో వారే ఆధిక్యంలో ఉన్నట్లుగా చూపిస్తారని నేను ముందు నుంచి చెబుతూనే ఉన్నాను. కొన్నిచోట్ల రెండు, మూడు రౌండ్ల తర్వాత కౌంటింగ్ ఆపేశారు. టీఎంసీని అణచివేసేందుకు కేంద్ర బలగాలను బలవంతంగా ఉపయోగిస్తున్నారు. సీట్ల ఆధిక్యంపై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారు.  ఎన్నికల సంఘం కేంద్ర బలగాలతో కలిసి ఇష్టానుసారం వ్యవహరిస్తోంది. రాష్ట్ర పోలీసులు కూడా కేంద్ర బలగాలకు పూర్తిగా లొంగిపోయారు' అని మమత ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ ఏజెంట్లు, కార్యకర్తలు ఆందోళన చెందొద్దని, ధైర్యంగా ఉండాలని కోరారు. ఇంకా చాలా రౌండ్లు ఉన్నాయని.. తుది ఫలితాల్లో తమదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. కాగా.. 293 సీట్లకు ఓట్ల లెక్కింపు జరుగుతుండగా.. 190 స్థానాల్లో భాజపా ఆధిక్యంలో ఉంది. టీఎంసీ 97 స్థానాల్లో, కాంగ్రెస్ 1 చోట ఆధిక్యంలో ఉన్నాయి. ఈ క్రమంలో ఎన్నికల కౌంటింగ్‌కు ముందు బీజేపీపై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. చాలా ప్రాంతాల్లో విద్యుత్ కోతలు చోటు చేసుకున్నాయన్నారు. సీసీ టీవీలు కూడా ఆఫ్ అయ్యాయని పేర్కొన్నారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లు ఉంచిన ప్రదేశాలకు వాహనాల రాకపోకలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. ఇవన్నీ బీజేపీ అదేశాల మేరకే జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో ఈ పరిస్థితులు నెలకున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ పార్టీ కార్యకర్తలకు సీఎం మమతా బెనర్జీ స్పష్టం చేశారు. ఏదైనా అనుమా నాస్పదంగా అనిపిస్తే.. వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని వారికి సీఎం మమతా బెనర్జీ స్పష్టం చేశారు. అలాగే సీసీ టీవీ ఫుటేజ్ కోసం అధికారులను డిమాండ్ చేయాలని కేడర్‌ను పశ్చిమ బెంగాల్ సీఎం కోరారు. మరోవైపు కోల్‌కతాలోని ఖుదీరామ్ అనుశిలిని స్టేడియంలో కెమెరా ఆఫ్ చేసి ఉన్న కంప్యూటర్ స్క్రీన్ వీడియోను మమత కేబినెట్‌లోని మంత్రి శశి పంజా తన ఎక్స్ ఖాతా ద్వారా పంచుకున్నారు. వీడియో ఆఫ్ చేసిన ఫుటేజ్ తమకు చూపించాలని అధికారులను తాము డిమాండ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. తమ పోరాటం కొనసాగుతుందని వివరించారు. శ్యామ్‌పుకూర్ అసెంబ్లీ స్థానం నుంచి టీఎంసీ అభ్యర్థిగా శశి పంజా బరిలో నిలిచారు.

# తెలంగాణలోనూ ఇక బిజెపి ఖాయం

### ఇండియా కూటమికి ఈ ఫలితాలు చెంపపెట్టు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు

హైదరాబాద్,

తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ప్రజలు ఇండియా కూటమికి బుద్ధి చెప్పారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. ఈ ఫలితాలను చూస్తే తెలంగాణలోనూ భాజపా అధికారంలోకి వస్తుందనేది స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు. గత 33 ఏళ్లు కమ్యూనిస్టులు, 15 ఏళ్లు తృణమూల్ పాలించిన బెంగాల్ కోటలో భాజపా విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. అస్సాంలో మూడోసారి భాజపా కూటమి అధికారంలోకి వస్తోందన్నారు. కుటుంబ రహిత, అవినీతి రహిత పాలన అందించాం కాబట్టే.. అస్సాంలో మళ్లీ తమ పార్టీ విజయం సాధించిందని తెలిపారు. ఉత్తరాది, దక్షిణాది వైషమ్యాలు సృష్టించిన ఇండియా కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. తమిళనాడులో అధికార డీఎంకే పార్టీ తుడిచి పెట్టుకుపోతుందన్నారు. కూకట్‌పల్లి నుంచి మైనార్టీలు భాజపాలో చేరారని.. ముస్లిం మహిళలు మోదీని పెద్దన్నగా భావిస్తున్నారన్నారు. మే 10న పరేడ్ మైదానంలో జరిగే బహిరంగ సభకు పెద్దఎత్తున జనం తరలిరావాలని పిలుపునిచ్చారు.

# కేరళ కాంగ్రెస్ కార్యాలయంలో సంబరాలు

### కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిన కెసి వేణుగోపాల్

### ప్రజలు మార్పు కోరుకున్నారన్న శశిథరూర్

తిరువనంతపురం,అక్షరకలం ప్రతినిధి

కేరళం అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ప్రస్తుతం యూడీఎఫ్ 97 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, అధికార ఎల్‌డీఎఫ్ 42 సీట్లలో లీడింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో యూడీఎఫ్ విజయం తథ్యంగా కనిపిస్తోంది. దీంతో కేరళం తదుపరి సీఎం ఎవరనే చర్చ మొదలైంది. ఈ విషయంపై కాంగ్రెస్ నేత, కేరళంకు చెందిన తిరువనంతపురం ఎంపి శశిథరూర్ స్పందించారు. రాష్ట్రంలో ఓటర్లు మార్పు కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయని శశిథరూర్ తెలిపారు. పాలన పట్ల మరింత నిర్మాణాత్మకమైన, దూరదృష్టితో కూడిన విధానం వైపు ఓటర్లు మారుతున్నట్లు ఈ తీర్పు సూచిస్తుందన్నారు. పాలక కూటమికి చెందిన కొందరు మంత్రులకు, ఎమ్మెల్యేలకు ప్రజలు వ్యతిరేకంగా ఓటు వేశారు. వారికి ఓటు వేయడం అంటే, దుష్పరిపాలన కొనసాగడమేనని ప్రజలు గ్రహించారు. ఇది ఓటర్ల విచక్షణకు అద్భుతమైన సంకేతం. ఫలితం ఊహించిన దానికంటే మెరుగ్గా ఉంది. ఇక్కడ సునాయాసంగా మెజారిటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలం. తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే విషయం నాకు తెలియదు. హైకమాండ్ తుది నిర్ణయం తీసుకుంటుంది' అని థరూర్ సమాధానమిచ్చారు కేరళంలో యూడీఎఫ్ గెలిస్తే



ముఖ్యమంత్రి అయ్యేందుకు పార్టీలో చాలా మంది అర్హులు ఉన్నారని , అయితే ఆ పదవికి ముగ్గురి పేర్లను పరిశీలిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పీజే కురియన్ శనివారం తెలిపారు. అయితే ఆయన ఆ ముగ్గురి పేర్లను వెల్లడించలేదు. ముఖ్యమంత్రి ఎవరనే విషయంలో హైకమాండ్ తీసుకునే తుది నిర్ణయాన్ని పార్టీలోని ప్రతిఒక్కరూ ఆమోదిస్తారని ఆయన చెప్పారు. అయితే అందరి దృష్టి కెసిఆ వేణుగోపాల్‌పై ఉందని ప్రచారం. కేరళం అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూనైటెడ్ డెమొక్రటిక్ ఫ్రెంట్ (యూడీఎఫ్) కూటమి తన సత్తా చాటింది. మొత్తం140 అసెంబ్లీ స్థానాలకు గాను 100కు పైగా నియోజకవర్గాల్లో యూడీఎఫ్ అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. దీంతో కేరళం రాజధాని తిరువనంతపురంలోని కేపీసీసీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సంబరాలు మిన్నంటాయి. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ కేక్ కట్ చేశారు. సహచర నేతలకు ఆయన మిఠాయిలు పంచి పెట్టారు. కార్యాలయం వెలుపల కార్యకర్తలు, నేతలు బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా కేరళం ప్రదేశ కాంగ్రెస్ కమిటీ కార్యాలయానికి పార్టీ శ్రేణులు పోటెత్తాయి. అందుకు సంబంధించిన వీడియోలను పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. అలాగే దేశ రాజధాని న్యూఢిల్లీలో సైతం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. దాదాపు దశాబ్దం తర్వాత కేరళంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుండడంతో.. ఆ పార్టీ నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ కేవలం 40 స్థానాల్లోనే అధికృతను ప్రదర్శిస్తుంది.

# దేశమంతా డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం

### స్థానిక వ్యతిరేకతతోనే కేరళలో కాంగ్రెస్ విజయం

### కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్య

కరీంనగర్, అక్షరకలం ప్రతినిధి

దేశమంతా ఇక డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. పశ్చిమబెంగాల్‌లో ఎన్నో అరాచకాలు జరిగాయని.. బంగ్లా చొరబాటు దారులకు దారులు మూసుకుపోయాయని సంజయ్ కుమార్ పేర్కొన్నారు. దేశం అంతా బీజేపీని కోరుకుంటోందని ఉద్ఘాటించారు. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని సీఎం  రేవంత్‌రెడ్డి కలలు కంటున్నారని అన్నారు. సీఎం ఎక్కడికి వెళ్తే.. అక్కడ కాంగ్రెస్‌కు ఓటమినేనని ఎద్దేవా చేశారు. కేరళంలో ప్రభుత్వంపై వ్యతిరేకత ఉండటంతోనే.. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు కొంత అనుకూలంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ రావాలని ప్రజలు కోరుకున్నారని అన్నారు. బీజేపీకి అసలు ప్రచారకర్త రాహుల్ గాంధీనేనని బండి సంజయ్ సెటైర్లు గుప్పించారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన రాజకీయాలు చేసేందుకు ప్రయత్నించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తమిళనాడు సీఎం స్టాలిన్‌కు ఈ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టులాంటివని బండి సంజయ్ అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రాష్టాల్లోన్రూ మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్లు రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ దుకాణంలో జరిగిన కాల్పుల ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పాల్సింది పోయి.. ఈ ఘటనను రాజకీయ కోణంలో చూస్తున్నారని విమర్శించారు. దుకాణం యాజమాన్యంతో మాట్లాడానని, బాధితులకు అండగా నిలవాలని కోరానని అన్నారు.

# ఓఆర్‌ఆర్‌పై వాహనాలు నిలపడం నేరం

### సెల్ఫీలు, విశ్రాంతి కోసం ఆపడం సరికాదు

### బ్రేక్‌డౌన్ అయినప్పుడు 14449కు ఫోన్ చేయండి

### వాహనదారులకు కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరిక

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రయాణించే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ కీలక సూచన చేశారు. ఇటీవల కాలంలో ఆగి ఉన్న వాహనాలను వెనుక నుంచి వేగంగా వచ్చే వాహనాలు ఢీకొట్టడం వల్ల జరుగుతున్న ప్రమాదాలను నివారించడానికి పలు సూచనలు చేశారు. ఈ మేరకు సజ్జనార్ ఓ ప్రకటన విడుదల చేశారు. వాహనాల బ్రేక్ డౌన్, మెడికల్ ఎమర్జెన్సీ వంటి బలమైన కారణాలు ఉంటే తప్ప, సెల్ఫీలు దిగడానికి లేదా విశ్రాంతి తీసుకోవడానికి వాహనాలను రోడ్డు పక్కన నిలపడం చట్టరీత్యా నేరమని.. అత్యంత ప్రమాదకరమని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఒకవేళ మీ వాహనం ఆగిపోతే, తక్షణమే 14449 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. వీరు మీకు తగిన సహాయం అందించడమే కాకుండా, ఇతర వాహనదారులను అప్రమత్తం చేసే ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. అత్యవసర పరిస్థితిలో వాహనాన్ని నిలపాల్సి వస్తే, వేగంగా వచ్చే ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా ఎడమ వైపు ఉన్న లైన్‌లో మాత్రమే నిలపాలని సీపీ సజ్జనార్ సూచించారు. వాహనం ఆపినప్పుడు, వెనుక నుంచి వచ్చే వారికి కనీసం 50 నుంచి 100 మీటర్ల దూరం నుంచే తెలిసేలా 'రిఫ్లెక్టివ్ ట్రయాంగిల్స్' లేదా ఇతర హెచ్చరిక గుర్తులను ఏర్పాటు చేయాలని తెలిపారు. వాహనం ఆపి ఉన్నంత సేపు హజార్డ్ లైట్లను (నాలుగు ఇండికేటర్లు) ఆన్ చేసి ఉంచడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చని అన్నారు. క్షఖీఖీపై వాహనాల వేగ పరిమితి గంటకు 120 కిలోమీటర్ల వరకు పెంచిన నేపథ్యంలో, ఒక్క చిన్న పొరపాటు కూడా భారీ ప్రాణ నష్టానికి దారితీసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నిబంధనలను పాటించి మీ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడాలని సీపీ సజ్జనార్ సూచించారు.

# ఎన్నికల ఫలితాల ప్రభావం లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై,

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు  లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో పాటు ఎన్నికల ఫలితాలు కూడా ప్రభావం చూపించడంతో సెన్సెక్స్ 355.90 పాయింట్ల లాభంతో 77,269.40 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 77,910.75 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మరోవైపు నిఫ్టీ కూడా 121.75 పాయింట్ల లాభంతో 24,119.30 వద్ద స్థిరపడింది. నేడు హెచ్‌యూఎల్, మారుతీ సుజుకీ, బజాజ్ ÷నాన్స్ సంస్థల షేర్లు టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, ఇన్ఫోసిస్ నష్టాలను చవిచూశాయి. ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.08 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరుకుంది.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

### కొనుగోళ్లు లేక అన్నదాతల ఆగమాగం

### శనగ పంట చేతికి వచ్చినా కొనుగోళ్లు ఏవీ

### సదాశివపేటలో రైతులను పరామర్శించిన కెటిఆర్

సంగారెడ్డి,  అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుని చచ్చే వరకు వేధిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. శనగ పంట వచ్చి.. నెల రోజులైనా ఇప్పటి వరకు ఆ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా ఇప్పటి వరకు సరిగా ఇవ్వలేదన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని పంటలు కొనుగోలు చేస్తామని చెప్పి రైతులను ఈ ప్రభుత్వంలోని నేతలు పచ్చి మోసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఏ పంట కూడా సరిగ్గా కొనుగోలు చేయడం లేదంటూ ప్రభుత్వ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. 95 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాల్సి ఉండగా.. కేవలం 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఇప్పటికి ప్రారంభించ లేదన్నారు. ధాన్యం దళారుల పాలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కేటీఆర్ కుండ బద్దలు కొట్టారు.  సీఎం కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతు బంధు వేశారని కేటీఆర్ గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు చేయవద్దని ఈ ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరోపించారు. అందుకే ఈ ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని వివరించారు. సీఎం, మంత్రులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడైనా సందర్శించారా..? అని ఈ సందర్భంగా రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు.



సీఎంకి భూముల కొనుగోళ్లు, రియల్ ఎస్టేట్‌పై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడదెబ్బ, పిడుగులు, గుండెపోటు తదితర కారణాలతో రైతులు చనిపోతుంటే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ రాసిన లేఖతో రైతులపై ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో తెలుస్తోందన్నారు.  రాబోయే వారం రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతులకు ధైర్యం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అవసరం అయితే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపడతామన్నారు. ధాన్యం కొనుగోలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ఆ క్రమంలో ఈ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇకపోతే సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై కెటిఆర్  తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ పరిశీలించారు.  ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనకుండా గోస పుచ్చుకుంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రైతులకు కేటీఆర్ భరోసా ఇచ్చారు. రైతులకు సమయానికి రైతుబంధు వేసిన చరిత్ర కేసీఆర్‌ది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనకుండా అన్నదాతలను వేధిస్తోందని అన్నారు. ఆంక్షలు లేకుండా పంటలు కొన్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరకు పంటను కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరి, జొన్నలు, శనగ పంటలకు మద్దతు ధర ఇవ్వడం లేదని తెలిపారు. రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ కదం తొక్కుతుందని పేర్కొన్నారు. రాబోయే వారం రోజుల పాటు కొనుగోలు కేంద్రాలను పరిశీలిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు  కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులంతా కొనుగోలు కేంద్రాల వద్ద నిరసన తెలియజేయాలన్నారు. తహశీల్దార్, ఆర్డీవోలకు వినతిపత్రాలు ఇవ్వాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీద్దామని అన్నారు.



# డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 04:**

డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని బెల్లంపల్లి డివిజన్ పరిధిలో బెల్లంపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో నోడల్ అధికారిగా రాజస్వ మండల అధికారిని నియమించి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరించిన 30 రోజులలోగా పరిష్కరించాలని, లేని పక్షంలో తిరస్కరణ, అందుకు గల కారణాలతో దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల సంబంధిత వివరాలను పోర్టల్ లో నమోదు చేసి అర్జీదారులకు రసీదు అందించాలని, దరఖాస్తుదారులు ప్రజావాణి పోర్టల్ లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి వచ్చే ప్రజలకు త్రాగునీరు, కుర్చీలు, అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు

## శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేదు

**జడ్చర్ల, మే 4. అక్షర కలం :**



జిల్లాలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు జడ్చర్ల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్ తెలిపారు.
ఈ నేపథ్యంలో బజరంగ్ దళ్, గోసంరక్షణ సమితి, విహెచ్పి సభ్యులతో సమావేశం నిర్వహించి, పశువుల అక్రమ రవాణా నిరోధంపై చట్టపరమైన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పశువులను అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని ఆయన స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేయడంలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. గోసంరక్షణ పేరుతో ఎవరూ చట్టాన్ని చేతిలోకి తీసుకోరాదని హెచ్చరించిన కమలాకర్, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు సూచిస్తూ, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడుతూ, సామాజిక సామరస్యాన్ని పరిరక్షించడంలో పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో కట్టుబడి పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు.

# పొన్నారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


**మందమర్రి, మే 04 అక్షర కలం:**



మండలంలోని పొన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం గ్రామ సర్పంచ్ పెంచాల మధు ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో సైతం ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ సెగ్గం వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నారం వెంకటాపూర్ గ్రామాల సర్పంచ్లు మధు, వెంకటేష్ లు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి, రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2389 రూపాయలు, సాధారణ రకానికి 2369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అదనంగా అందించడం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిల్ పేట్ గ్రామ సర్పంచ్ నెండుగురి పున్నం, పొన్నారం ఉపసర్పంచ్ పెంచాల అమృత రాజలింగు, ఏపిఎం చంద్రశేఖర్, సిసి చారి, సిఏ నల్లెల్లి తిరుమల, వివో అధ్యక్షురాలు గోగు సుమలత, వార్డు సభ్యులు బొజ్జ కుమారి, బోర్లకుంట లక్ష్మణ్, మాజీ సర్పంచ్ వారు రవీందర్ రావు, వెంకటాపూర్ లో గ్రామ ఉపసర్పంచ్, వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతుల పేరు చెప్పుకొని పబ్బం గడపవద్దు

జగిత్యాల మే 4 (అక్షర కలం) మోతె రోడు పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవన్ రెడ్డి కొడిమ్యాలలో ధర్నా చేయడం విడ్డూరంగా ఉంది. చొప్పదండి నియోజకవర్గంలో వరిధాన్యం కొనుగోలు సజావుగా జరుగుతున్నాయి. ప్రశ్నించే గొంతుక అని చెప్పుకునే జీవన్ రెడ్డి బిఆర్ఎస్ గొంతుకగా మారిపోయారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో క్వింటాలకు 10 కేజీల ధాన్యం కటింగ్ చేసి రైతులను గోసపెట్టిన బిఆర్ఎస్ పక్షాన జీవన్ రెడ్డి గారు మాట్లాడడం విడ్డూరంగా ఉంది. గత దశాబ్ద కాలంలో ఎన్నో వందల సార్లు బిఆర్ఎస్ అవినీతి పాలనపై విమర్శించిన మొదటి వ్యక్తి జీవన్ రెడ్డి.



బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులకు వ్యవసాయానికి 2 లక్షల 68 వేల కోట్లు ఖర్చు చేస్తే, కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఒక లక్ష 52 వేల కోట్లు ఖర్చు చేసింది. 25 లక్షల మంది రైతులకు ఒకే దఫా రుణమాఫీ 21,000 వేల కోట్లు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులకు సైతం రుణమాఫీ అయ్యాయి.

# ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు

## అసోం, పుదుచ్చేరిల్లో అధికారం నిలబెట్టుకున్న బిజెపి

## బెంగాల్లో పాగా వేసిన బిజెపి..మట్టి కరిచిన మమతా బెనర్జీ

## కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడిఎఫ్ విజయం

## తమిళనాట విజయ్ కొత్త కెరటం

**న్యూఢిల్లీ, అక్షర కలం,**

ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు బిజెపికి అనుకూలంగా వచ్చాయి. అసోం, పుదుచ్చేరిలో అధికారం నిలుపుకున్న బిజెపి, బెంగాల్లోనూ విజయభేరి మోగించింది. కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడిఎఫ్ విజయం సాధించింది. తమిళనాట విజయ్ నేతృత్వంలోని టివికె అనూహ్యంగా దూసుకుని వచ్చింది. యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ తమిళనాడులో నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ హవా కొనసాగింది. డీఎంకే, అన్నాడీఎంకేను దాటి ఆధిక్యంలో కొనసాగుతోంది. పశ్చిమ బెంగాల్లో తృణమూల్ కాంగ్రెస్కు గట్టి షాకిస్తూ భాజపా దూసుకెళ్లింది. కేరళలో యూడీఎఫ్ కూటమి ఆధిక్యంలో కొనసాగుతోంది. తమిళనాడులో మొత్తం 234 స్థానాలు ఉండగా.. టీవీకే 104 చోట్ల ఆధిక్యంలో ఉంది. డీఎంకే 62, అన్నాడీఎంకే 68 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్లో 293 స్థానాలకు గానూ.. భాజపా దాదాపు 205 చోట్ల ఆధిక్యంలో ఉంది. టీఎంసీ 85 చోట్ల ముందంజలో కొనసాగుతోంది. కేరళలో 140 స్థానాలుండగా.. యూడీఎఫ్ 100 సీట్లను గెల్చుకుంది.. ఎల్డీఎఫ్ 32 స్థానాల్లో, ఎన్డీయే 3చోట్ల గెలుపొందింది. అస్సాంలో 126 స్థానాలుండగా.. భాజపా 100కు పైగా సీట్లతో హ్యాట్రిక విజయాన్ని నమోదు చేసింది. స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. కాంగ్రెస్ 26 చోట్ల ముందంజలో ఉంది. పుదుచ్చేరీలో 30 స్థానాలకు గానూ ఎన్నార్ కాంగ్రెస్9 చోట్ల గెలిచి 11 చోట్ల ఆధిక్యంలో ఉంది. కాంగ్రెస్ 2 చోట్ల గెలిచి.. 5 స్థానాల్లో ముందంజలో ఉంది. మొత్తంగా బిజెపి తనకున్న రెండు రాష్ట్రాలకు తోడు బెంగాల్లో పాగా వేసింది. కేరళలో పదేళ్ల తరవాత మళ్లీ కాంగ్రెస్ అధికారం దక్కించుకుంది. తమిళనాట ద్రవిడ పార్టీలకు పరాభవం తప్పలేదు.

# ప్రజావాణి దరఖాస్తులకు గడువు లోపే పరిష్కారం -- కలెక్టర్ ఖుష్బూ గుప్తా గట్టి ఆదేశాలు

## ఒక్కరోజే 116 వినతుల స్వీకరణ -- అధికారులకు స్పష్టమైన డెడ్‌లైన్

**మహబూబ్‌నగర్, మే 4. అక్షర కలం :**





ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్పష్టం చేశారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును గడువు లోపే పరిష్కరించాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియతో కలిసి అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. మొత్తం 116 దరఖాస్తులు అందగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా శ్రద్ధగా విన్నారు. సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి, సమస్య యొక్క మూలాన్ని అర్థం చేసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకూడదని, నిర్దేశిత గడువులో పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, సంక్షేమం, భూ రికార్డులు, గృహ నిర్మాణం, రవాణా, పోలీస్, విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి వంటి పలు శాఖలకు చెందిన వినతులు అధికంగా వచ్చాయి. కారుణ్య నియామకాలపై దృష్టి -- మే 10లోపు ఖాళీల వివరాలు సమర్పణ ప్రజావాణి అనంతరం నిర్వహించిన జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా కీలక సూచనలు చేశారు. కారుణ్య నియామకాల ప్రక్రియను వేగవంతం చేయాలని, ఖాళీ పోస్టుల వివరాలను అన్ని శాఖలు మే 10లోపు సమర్పించాలని ఆదేశించారు. ఆఫీస్ సబార్డినేట్, రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ తదితర ఖాళీలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రోస్టర్ వారీగా నిర్ణీత ఫార్మాట్‌లో అందించాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ఉపాధి కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, దీనిని మానవతా దృక్పథంతో చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, డి.ఆర్.ఓ రాంరెడ్డి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయిలో ప్రజావాణి ప్రారంభం -- ప్రజల సమస్యలకు స్థానికంగానే పరిష్కారం

**మహబూబ్‌నగర్, మే 4. అక్షర కలం :**





ప్రజల సమస్యలను త్వరితగతిన, స్థానిక స్థాయిలోనే పరిష్కరించాలనే లక్ష్యంతో జిల్లా పరిపాలన మరో ముందడుగు వేసింది. మహబూబ్‌నగర్ పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయం (ఆర్.డి.ఓ)లో డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సోమవారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ దిశానిర్దేశాల మేరకు ప్రజల సమస్యలను వారి వద్దకే వెళ్లి పరిష్కరించే విధానానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లా కేంద్రంలో మాత్రమే నిర్వహిస్తున్న ప్రజావాణిని మరింత ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో డివిజన్ స్థాయికి విస్తరించినట్లు వెల్లడించారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు, ఆర్.డి.ఓ కార్యాలయాలలో కూడా ప్రజావాణి నిర్వహించబడుతుందని తెలిపారు. దీంతో దూర ప్రాంతాల ప్రజలు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమీప ఆర్.డి.ఓ కార్యాలయంలోనే సమర్పించుకునే వీలుంటుందని చెప్పారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై, ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి నిర్ణీత గడువులో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణికి వచ్చే అర్జీదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ, కూర్చునే సదుపాయాలు వంటి మౌలిక వసతులను సమకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ నవీన్, మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ ఘన్సిరాం, మున్సిపల్, విద్య, వైద్య శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవం

## నేల ఆరోగ్యం కాపాడితేనే స్థిరమైన దిగుబడులు: ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

**మహబూబ్ నగర్ .మే 4. అక్షర కలం :**

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల్లో భాగంగా చిన్నచింతకుంట మండలం వడ్డెమాన్ గ్రామంలో సోమవారం రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని, పంట మార్పిడి విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించిన ఆధునిక పద్ధతులు అనుసరించడం ద్వారా దిగుబడులు పెంచుకోవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతు భరోసా వంటి పథకాలు అమలు చేస్తోందని, రైతుల పంటలకు



సరైన ధర అందేలా కొనుగోలు కేంద్రాలను ముందుగానే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ మాట్లాడుతూ రైతు వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. హెచ్‌టీ, బీటీ కాటన్ విత్తనాలు వాడకూడదని, యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని, పంట మార్పిడి పాటించాలని చెప్పారు. భూసార పరీక్షలు చేయించి, ఫలితాల ఆధారంగా ఎరువులు వినియోగించాలని, అవసరమైనప్పుడు మాత్రమే రసాయన మందులు వాడాలని సూచించారు. వానాకాలంలో =చీ=-15048, ధీూ-5204, ఖచీవీ-1638, ఎమీ, ఔ+ూ-962, జీ+ూ-1798 వంటి సన్నగింజ రకాలను సాగు చేయాలని తెలిపారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా. పి. అర్చన మాట్లాడుతూ తక్కువ యూరియా వినియోగంతో సాగు ఖర్చులు తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు. పంట మార్పిడి పాటించడం ద్వారా స్థిరమైన ఆదాయం సాధ్యమవుతుందని, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం పొందవచ్చని వివరించారు. శాస్త్రవేత్త డా. కే. కల్యాణి మట్టి నమూనాల సేకరణ విధానం, సోయిల్ హెల్త్ కార్డు ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించారు. కార్డులో సూచించిన మేరకు ఎరువులు వినియోగిస్తే భూమి సారాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేశ్ ఖన్నా, ఎంపీడీవో లక్ష్మీనర్సింహులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ సర్పంచ్ ఈశ్వర్ సింగ్, డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఎండీ అమీర్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 100 మంది రైతులు హాజరయ్యారు.

# వడదెబ్బ నివారణలో వైద్య శాఖ చురుకుదనం

## 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో విస్తృత చర్యలు

**మహబూబ్ నగర్, మే 4. అక్షర కలం :**

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో "ప్రజా పాలనా--ప్రగతి ప్రణాళిక"లో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ముఖ్యంగా ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వడదెబ్బ నివారణకు విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టారు.
జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న 194 మంది కూలీలకు వడదెబ్బ నుంచి రక్షణ చర్యలపై అవగాహన కల్పించి, 2126 ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అదే సమయంలో క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా రాజాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కుచెరికల్, కేతిరెడ్డిపల్లి గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. మొత్తం 143 మందికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించగా, 4 మందికి తెమడ పరీక్షలు చేశారు. వీరిలో ఒకరికి క్షయ వ్యాధి నిర్ధారణ కావడంతో తక్షణ చికిత్స ప్రారంభించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటి సర్వే చేపట్టారు. మొత్తం 659 గృహాలను పరిశీలించి నీటి నిల్వల్లో లార్వా పరిస్థితిని పరీక్షించారు. రెండు గృహాల్లో లార్వా గుర్తించి నిర్మూలన చర్యలు చేపట్టారు. అదేవిధంగా జ్వరంతో బాధపడుతున్న నలుగురిని గుర్తించి రక్తపరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స అందించారు. జిల్లా వైద్యశాఖ అధికారులు ప్రజలు ఎండాకాలంలో జాగ్రత్తలు పాటించాలని, శుద్ధమైన నీరు ఎక్కువగా తీసుకోవాలని, జ్వరం లేదా ఇతర లక్షణాలు కనపడిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ప్రభుత్వాల్లో లోపించిన ఆర్థిక క్రమశిక్షణ !

తెలుగు రాష్ట్రాల్లో ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉంది. ఉద్యోగుల బకాయిలను చెల్లించలేని దుస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉంది. ఎపిలో కిందామీదా పడి కేంద్రం నుంచి కొన్ని గ్రాంటలు తెచ్చుకుని సర్దుకుంటున్నారు. ఎన్‌డిఎలో చంద్రబాబు కీలకం కావడంతో ఇప్పుడు కేంద్రం ఆయన పాదాక్రాంతం అవుతోంది. చంద్రబాబును కేంద్రమంత్రులు పొగిడేస్తున్నారు. పథకాలకు సంబంధించి నిధులను ఆగమేఘాల మీద విడుదల చేస్తున్నారు. అయినా ఆర్థిక క్రమశిక్షణ ఇరు రాష్ట్రాల్లో కనిపించడం లేదు. తెలంగాణ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క లెక్కలు సరిగా వేయడం లేదు. దుబారా ఖర్చులకు విదల్చడం తప్ప, అసలు వ్యవహారాల్లో పెద్దగా పట్టించుకోవడం లేదు. పెన్షనర్లు, ఉద్యోగులకే 8వేల కోట్ల బకాయలు ఉన్నాయంటే ఎంత దౌర్భాగ్యంగా ప్రభుత్వం నడుస్తుందో చెప్పవచ్చు. ఈ మధ్యే వేయికోట్లు విడుదల చేశారు. ఇకనుంచి నెలనెలా వేయికోట్లు విడుదల చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అయితే ఉద్యోగులకు వారికి చెల్లించాల్సిన మొత్తాలను చెల్లించకుండా పోవడం దారుణం. అది గత కెసిఆర్ ప్రభుత్వమైనా, ఇప్పుడున్న రేవంత్ ప్రభుత్వమైనా వైఫల్యంగానే చూడాలి. జీతాలు 1వ తారీఖున వేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం మరింత అసమర్థతగా చూడాలి. దుబారా ఖర్చులు, దుబారా పథకాలు, హెలికాప్టర్ తిరుగుళ్లు మాత్రం ఆగడం లేదు. అందుకే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల విషయంలో ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం రెండున్నరేళ్లుగా నాన్చివేత ధోరణి కొనసాగించింది. ఆర్థికంగా భారం పడని సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోకపోవడంతో ఉద్యోగుల్లో అసంతృప్తి పేరుకుపోతోంది. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాల్లో కలెక్టర్లు, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమావేశమై ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సి ఉండగా వారూ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ యంత్రాంగంలో జవాబుదారీతనం లోపించడంవల్ల ఇలా జరుగుతోందని అనుకోవాలి. అధికార యంత్రాంగంలో బాధ్యతా రాహిత్యం వారసత్వంగా కొనసాగుతోంది. ఇకపోతే ఉద్యోగులు కూడా లంచాలకు మరిగారు. చిన్నపనికి కూడా లంచం లేనిదే ఫైలు ముట్టడం లేదు. అంతెందుకు మాట్లాడడం లేదు. పంచాయితీల్లో వేయి తడపనిదే మాట్లాడడం లేదంటే అవినీతి ఎంతగా పెరిగిందో చూడవచ్చు. జిల్లాలు పెరిగితే కలెక్టర్లకు పనులు సులువువుతాయని అనుకున్నారు. కానీ అసలు కలెక్టర్లు తమ క్షేత్ర పరిధిలో పర్యవేక్షించడం మానేశారు. గ్రామస్థాయిలో ఉద్యోగులపై అజమాయిషీ కనిపించడం లేదు. ఫలితంగా సమస్యలు పేరుకుపోవడమే కాకుండా కొత్త సమస్యలు తరుముకు వస్తున్నాయి. దీనికితోడు మంత్రుల్లో కూడా బాధ్యత కనిపించడం లేదు. ఎవరు కూడా సమస్యను పరిష్కరించాలన్న చొరవ చూపడం లేదు. ఆర్థికమంత్రి భట్టి చొరవ చూపి ఉంటే ఉద్యోగుల బకాయిలు ఇలా పేరుకు పోయేవి కావు. ఎంతసేపు ఆరు గ్యారెంటీలను అమలు చేశాం..మాది ప్రజాప్రభుత్వం అంటూ పోజులు ఇవ్వడం తప్ప ఏమీ చేయడం లేదు. అంతెందుకు జర్నలిస్టుల అక్రిడేషన్ల సమస్యకూడా రెండున్నరేళ్లు అయినా సక్రమంగా పరిష్కరించలేకపోయరు. అసమర్థ మంత్రులు, అధికారుల వల్లనే పరిస్థితి మరింత అయోమయంగా మారింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు కొండల్లా పేరుకుపోతున్నా, రెండున్నరేళ్లుగా డిప్యూటి సిఎం భట్టి నోరు మెదపలేదు. ఆర్థికశాఖ చూస్తున్న ఆయన దీనిపై దృష్టి పెట్టలేదు. బకాయిలు అందక పలువురు పెన్షనర్లు న్యాయస్థానం తలుపు తట్టడం, ప్రభుత్వానికి కోర్టు అక్షింతలు వేయడం జరిగినా తక్షణంగా సమస్యను పరిష్కరించలేక పోయారు. అందుకు కారణం లేకపోలేదు. ఉన్న డబ్బులు పందేరాలకు సరిపోతోంది. కొత్త పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించేందుకు తయారవుతున్నారు. కమీషన్ల లేనిదే బిల్లులు పాస్ కావడం లేదని లోకం కోడై కూస్తున్నా మేల్కోవడం లేదు. నిజానికి పెన్షన్లు ఆపడం, బకాయిలు చెల్లించకపోవడం అన్నది కెసిఆర్ హయాంలోనే పెద్ద ఎత్తున జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే అమలు చేయడంతో బకాయిలు కొండల్లా పేరుకు పోయాయి. బకాయిల చెల్లింపు అనేది ప్రభుత్వం బాధ్యత. నిధుల కొరత అని ఈ బాధ్యత నుంచి తప్పించుకోలేరు. తెలంగాణ ప్రభుత్వమే కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఆర్థిక సంక్షోభంలోనే ఉంది. మిగతా రాష్ట్రాలు కూడా ఈ జాబితాలో చేరబోతున్నాయి. ఇందుకు ఉచిత పథకాలు తెల్ల ఏనుగుల్లా సవారీ చేస్తున్నాయని గుర్తించడం లేదు. ప్రభుత్వాలు అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి రాజకీయ పార్టీల ఉచిత పథకాల తీరే కారణం. ఇందులో ఎటువంటి మొహమాటం అక్కర్లేదు. వివిధ స్థాయిలలో నిర్లక్ష్యం ప్రవేశించడంతో జవాబుదారీ తనం లోపించింది. సమస్య ఏదైనా దాన్ని పరిష్కరించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదే. ఆయన కిందిస్థాయిలో ఏం జరుగుతందో తెలుసుకోవడం లేదు. ప్రభుత్వంపై పట్టు సాధించలేక పోతున్నారు. దీనికితోడు కాంగ్రెస్‌లో సొంత నిర్ణయాలు తీసుకునే వెసలుబాటు ఉండదు. మొత్తంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సమస్యల ఊబిలో చిక్కుకుపోతోంది. ఆర్థిక కష్టాలు ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అలవిగాని హామీల అమలుకు ప్రయత్నించి, అది సాధ్యం కాక ప్రభుత్వం చతికిలపడుతోంది. రైతుబంధు వంటి పథకాన్ని కూడా విడతల వారీగా అమలు చేయాల్సిన దుస్తితి కొనితెచ్చుకున్నారు. అప్పులు చేయడం, వడ్డీలకు చెల్లించడం నిత్యకృత్యంగా మారింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకే ఎనిమిది వేల కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. బిల్లుల చెల్లింపులో ప్రాధాన్యాలు పాటించకపోవడం,రాజకీయ పలుకుబడిని బట్టి చెల్లింపులు చేయడం వల్ల వివిధ వర్గాల ప్రజల్లో అసంతృప్తి నెలకొంటోంది. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించలేకుండా, అభివృద్ది పనులు చేయకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని హుంకరిస్తే..ప్రజలు ఆదరించాలని గుర్తించాలి. అధికారం అన్నది ప్రజల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉందని గుర్తించి మసలుకుంటే మంచిది.



# రైతు సంతోషంగా ఉంటేనే అందరూ సంతోషంగా ఉంటారు



ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మే 04 (అక్షర కలం)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక– రైతు వారం కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండలం,కనుకుల గ్రామంలో సోమవారం జరిగిన రైతు వేదిక స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...ఎప్పటికీ ఒక్కటే పంట వేయడం కాకుండా లాభదాయకమైన పంటల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. ఆయిల్ ఫామ్, పప్పు దినుసులు, వాణిజ్య పంటల పట్ల దృష్టి సారించాలన్నారు. రైతు సమస్యల పరిష్కారం పట్ల, వారి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే ప్రజలంతా సంతోషంగా ఉంటారని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.

**మీ విజ్ఞన్న భరోసా పథకం**

రైతు భరోసా, రైతు భీమా మాదిరిగా ఎంతో శ్రమకోర్చి పెద్దపల్లి నియోజకవర్గంలో కటింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు చేస్తూ రైతులకు మీ విజ్ఞన్న భరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే గారు అన్నారు. అటువైపు రైస్ మిల్లర్లను, ఇటు అధికార యంత్రంగాన్ని ఒప్పించి సమన్వయం చేస్తూ అహోరాత్రులు కష్టపడి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కటింగులు లేకుండా వడ్లు కొనుగోలు చేస్తున్న ఏకైక నియోజకవర్గం పెద్దపల్లి నియోజకవర్గమని విజయ రమణారావు తెలిపారు. రైతు సమస్యల పరిష్కారం విషయంలో.. వారి సంక్షేమం విషయంలో.. వారికి ఆపద సమయంలో ముందుండేది తానేనని అన్నారు. కొనుగోలు సెంటర్లలో ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతులు ఈ విషయంలోనూ ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని చెప్పారు.

**రైతులను దోచుకున్న బీఆర్ఎస్**

గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ పెద్దల అండదండలతో రైతులను కటింగ్ గల పేరిట దోచుకు తిన్నారని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. ఆ సమయంలోను తాను రైతుల పక్షాన పోరాడడం జరిగిందన్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు తమ రక్తాన్ని చెమటగా మార్చి ఉత్పత్తి చేసిన పంటలను అమ్ముకోవటానికి వస్తే వారిని వంచించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. తాను రైతు పక్షపాతినని, రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న తనకు నేరుగా తెలియజేస్తే పరిష్కారం చేయడం జరుగుతోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్, పలు గ్రామాల సర్పంచ్ లు, ప్రభుత్వ అధికారులు,మండల పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు...

## తంగెళ్లపల్లి దాడి ఘటన నిందితుల అరెస్టుకు చేయాలని బిజె హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కడమంచి సహదేవుడు డిమాండ్ చేశారు



**అక్షర కలం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి**

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం తంగెళ్లపల్లి గ్రామంలో బేడ బుడిగె జంగం కులానికి చెందిన సదుల వెంకటేష్ కుటుంబంపై జరిగిన దాడి ఘటనపై దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ ఘటనకు సంబంధించి నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు.

దళిత సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ, దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా సందర్భంగా పోలీసులు ముందస్తు జాగ్రత్తగా బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులో ఉంచారు. ఈ కార్యక్రమంలో బేడా బుడగజంగం హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు కోడిగంటి నరసింహ, రాష్ట్ర అధ్యక్షుడు కడమంచి సహదేవుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లె శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు కడమంచి చెన్నయ్య, రాష్ట్ర కార్యదర్శి బయిల్పాటి బన్ని, కాంగ్రెస్ నాయకుడు దార భాస్కర్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రయ్య, బీఆర్ఎస్ నాయకుడు సుధాకర్, మండల అధ్యక్షుడు సారంగి తదితర నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వనమహోత్సవంను విజయవంతం చేయాలి.



**అక్షర కలం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి**

వన మహోత్సవంలో భాగంగా వర్షాకాలంలో తమ లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు ఆయా శాఖల అధికారులు ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ఐడిఓసి సమావేశపు మందిరంలో సోమవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవానికి సంబంధించి జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం జోగులాంబ గద్వాల జిల్లాకు 11 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిందని చెప్పారు. లక్ష్యానికి అనుగుణంగా నర్సరీలలో మొక్కలను సిద్ధం చేయాల్సి ఉంటుందన్నారు. ఆయా శాఖల అధికారులు మొక్కలు పెంచడానికి తమ పరిధిలో ఎక్కడెక్కడ అవకాశం ఉంది, ఎన్ని మొక్కలు అవసరమనే నివేదికలను అందజేస్తే అందుకు అనుగుణంగా వర్షాకాలంలో మొక్కలను నాటడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సంవత్సరము అన్ని గ్రామ పంచాయతీలలో కూరగాయల విత్తనాలను కూడా రైతులు సాగు చేసేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తే వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయవచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, జిల్లా అటవీ శాఖ అధికారి ఆశీస్ సింగ్, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తంగెళ్ళపల్లి ఘటనపై నిరసనల ఉధృతి



**నవాబ్‌పేట, మే 4. అక్షర కలం :**

తంగెళ్ళపల్లి గ్రామంలో బేడ బుడగ జంగాల కుటుంబాలపై జరిగిన దాడి ఘటనపై నవాబ్‌పేటలో ఆగ్రహావేశాలు చెలరేగాయి. దళిత, బహుజన సంఘాలతో పాటు అల్ పార్టీ నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమం 'షో టైమ్స్' ప్రకారం క్రమబద్ధంగా కొనసాగి మండల కేంద్రంలో ఉద్రిక్తత వాతావరణాన్ని సృష్టించింది. బాధితులకు న్యాయం చేయాలని, నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నాయకులు గట్టిగా హెచ్చరికలు జారీ చేశారు. ఉదయం నివాళులతో ప్రారంభం నిరసన కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది. ముందుగా స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ దళితుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

**భారీ ర్యాలీతో ఆగ్రహావేశం**

ఉదయం 10 గంటల ప్రాంతంలో భారీ నిరసన ర్యాలీ ప్రారంభమైంది. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో దళిత, బహుజన సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు. "దళితులపై దాడులు ఆపాలి", "తంగెళ్ళపల్లి బాధితులకు న్యాయం చేయాలి", "నిందితులను వెంటనే అరెస్టు చేయాలి" అంటూ నినాదాలతో ప్రాంతం మారుమోగింది. ర్యాలీ కారణంగా కొంతసేపు రాకపోకలకు అంతరాయం కలిగింది.

**పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత**

మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో ర్యాలీ నవాబ్‌పేట పోలీస్ స్టేషన్‌కు చేరుకుంది. అక్కడ కొంతసేపు ఉద్రిక్తత నెలకొనగా, పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటకు దళిత సంఘాల నాయకులు, బాధితులు కలిసి ఎస్సైని కలిసి ఘటన వివరాలను వివరించారు.

ఫిర్యాదు -- కఠిన చర్యల డిమాండ్

దాడికి పాల్పడిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాల కింద కఠిన చర్యలు తీసుకుని వెంటనే అరెస్టు చేయాలని, బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. పోలీసులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**మీడియా సమావేశంలో హెచ్చరిక**

మధ్యాహ్నం 1:30 గంటలకు నిర్వహించిన మీడియా సమావేశంలో నాయకులు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో దళితులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పెద్ద ఎత్తున పాల్గొనిక ఈ నిరసన కార్యక్రమంలో బేడ బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షుడు కడమంచి సహదేవుడు, కోడిగంటి నర్సింహా, బీఎస్పీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు దారా పాల్గొన్నారు.


## పెసా గ్రామ సభలు సక్సెస్ లి డీ సిల్టేషన్ కి ఆమోదం



మంగపేట, మే 04 ( అక్షర కలం ) : ములుగు జిల్లా మంగపేట మండలంలోని వాడగూడెం, రమణక్కపేట, అకినేపల్లి మల్లారం గ్రామాల పరిధిలో గోదావరి నదిలో డీ సిల్టేషన్ ( పూడిక తీత ) కోసం సోమవారం నిర్వహించిన పెసా గ్రామ సభలు సక్సెస్ అయ్యాయి. రమణక్కపేట గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం 106 మంది గిరిజన ఓటర్లు ఉండగా రమణక్కపేటలోని ఎస్టీ కాలనీలో సోమవారం ఉదయం నిర్వహించిన పెసా గ్రామ సభకు 94 మంది హాజరు కాగా 79 మంది డీ సిల్టేషన్ ( పూడిక తీత ) కోసం అంగీకారం తెలిపారు. వాడగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం 207 మంది గిరిజన ఓటర్లు ఉండగా పాలాయిగూడెం ఎస్టీ కాలనీలో సోమవారం ఉదయం నిర్వహించిన పెసా గ్రామ సభకు 111 మంది హాజరు కాగా హాజరయిన 111 మంది డీ సిల్టేషన్ ( పూడిక తీత ) కోసం అంగీకారం తెలిపారు. అకినేపల్లి మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం 210 మంది గిరిజన ఓటర్లు ఉండగా అకినేపల్లి మల్లారం ఎస్టీ కాలనీలో నిర్వహించిన పెసా గ్రామ సభకు 176 మంది హాజరు కాగా హాజరయిన 176 మంది డీ సిల్టేషన్ ( పూడిక తీత ) కోసం అంగీకారం తెలిపారు. ఆయా గ్రామాలలో జరిగిన పెసా గ్రామసభల సందర్భంగా ఎలాంటి గొడవలు, ఆందోళనలు జరగకుండా ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, మంగపేట యస్ఐ టీ.వీ.ఆర్. సూరి, రెండవ యస్ఐ లంకదాసరి శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో పోలీసులు తగిన బందోబస్తు నిర్వహించారు. ఈ గ్రామ సభలలో ఏటూరునాగారం ఐటీడీఏ పెసా కో ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, మంగపేట తహశీల్దార్ తోట రవీందర్, ఎంపీడీఓ భద్రు నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఏసుపాదం, పంచాయతీ కార్యదర్శులు సాధు మురళి, ఎట్టి రాంబాబు, రంజిత్, ఆయా గ్రామ ప్రత్యేక అధికారులు తెల్లం విజయలక్ష్మి, భావన, ఆయా గ్రామాల పెసా కమిటి మొబలేజర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



## భువనేశ్వర్‌ను టీమ్ఇండియాలోకి తీసుకోవాలి

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు?? స్టార్ పేసర్? భువనేశ్వర్? కుమార్? ఈ ఐపీఎల్? సీజన్?లో అద్భుతంగా రాణిస్తున్నాడు. అత్యుత్తమ ఫామ్?తో ఆడుతూ ప్రతి మ్యాచ్?లో కనీసం ఒకట్రెండు వికెట్లు పడగొడుతున్నాడు. కీలక సమయాల్లో పరుగులు కట్టడి చేస్తూ మళ్లీ పాత భువీని గుర్తుచేస్తున్నాడు. అలా ప్రస్తుత సీజన్?లో అతడు జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ క్రమంలో అతడిపై ప్రశంసలు కురుస్తున్నాయి. తాజాగా భువీ ఫామ్?పై భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. భువీ పేరును టీ20 జట్టుకు పరిశీలించాలని అన్నాడు. ఈ మ్యాచ్ తర్వాత క్రిక్‌బజ్ చర్చలో పాల్గొన్న సెహ్వాగ్ భువనేశ్వర్? కమ్?బ్యాక్ గురించి సెలక్టర్లు ఆలోచించాలని సూచించాడు. "భువనేశ్వర్ ఈ సీజన్?లో? అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. అతని బౌలింగ్ చూడటం నిజంగా ఆనందాన్నిచ్చింది. మళ్లీ మనకు పాత భువనేశ్వర్? కనిపిస్తున్నాడు. అతని బౌలింగ్‌లో పదును ఉంది. ప్రతి మ్యాచ్‌లోనూ 2 నుంచి 3 వికెట్లు తీస్తున్నాడు. తాజా మ్యాచ్?లో కూడా 3 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్?లో ఆర్సీబీకి విజయావకాశాలు దగ్గర చేశాడు. అందుకే అతడికి 35ఏళ్లా, 36 ఏళ్లా అనేది చూడవద్దు' 'ఇంత బాగా బౌలింగ్ చేస్తుంటే టీ20లో కమ్‌బ్యాక్ ఇవ్వాల్సిందే. సెలెక్టర్లు దీని గురించి ఆలోచించాలి. భువీ ఒకట్రెండు కాదు దాదాపు అన్ని జట్లపై రాణిస్తున్నాడు. టాప్ క్వాలిటీ బ్యాటర్లపై అతను పైచేయి సాధిస్తున్నాడు. అందుకే అతడి బౌలింగ్ చూస్తే ముచ్చటేస్తుంది. అతడు బుమ్రాతో కలిస్తే టీమ్ఇండియా చాలా బలంగా మారుతుంది" అని వీరేంద్ర సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. కాగా, ఈ? ఐపీఎల్?లో 9 మ్యాచ్‌లు ఆడిన భువనేశ్వర్ 17 వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ రేసులో అగ్రస్థానంలో ఉన్నాడు.






## ఆర్సీబీ అభిమానుల మండిపాటు!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో గురువారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు), గుజరాత్ టైటాన్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఆతిథ్య గుజరాత్ టైటాన్స్ జట్టు గెలుపొందగా.. తొలిసారి బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ క్యాచ్ పెద్ద చర్చకు దారితీసింది. ఈ విషయంలో అంపైర్‌తో విరాట్ కోహ్లీ వాగ్వాదం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన ఆర్‌సిబి ఇన్నింగ్స్‌లోని 8వ ఓవర్‌లో జరిగింది. అర్షద్ ఖాన్ వేసిన బంతిని రజత్ పాటిదార్ డీప్ బ్యాక్‌వర్డ్ స్క్వేర్ వైపు కొట్టాడు. అక్కడ ఫీల్డింగ్ చేస్తున్న జాసన్ హోల్డర్, దాన్ని పట్టుకోవడానికి పరుగెత్తి స్లైడ్ చేశాడు. అయితే, హోల్డర్ పట్టుకున్న బంతిని వెంటనే నేలపై తాకింది. ఆన్-ఫీల్డ్ అంపైర్ సాఫ్ట్ సిగ్నల్ నియమం ఇప్పుడు అమలులో లేనప్పటికీ, థర్డ్ అంపైర్ కూడా దానిని 'అవుట్'గా ప్రకటించడం ఇప్పుడు వివాదానికి దారితీసింది. క్రికెట్ లా 33.3 ప్రకారం, ఒక ఫీల్డర్ బంతిపై మాత్రమే కాకుండా తన కదలికలపై కూడా పూర్తి నియంత్రణ కలిగి ఉండాలి. ఫీల్డర్ బంతిని పట్టుకున్న తర్వాత జారుతున్నప్పుడు లేదా కింద పడుతున్నప్పుడు బంతి నేలను తాకితే, అది చట్టబద్ధమైన క్యాచ్‌గా పరిగణించరు. గతంలో యాషెస్ సిరీస్‌లో మిచెల్ స్టార్క్ ఇలాంటి క్యాచ్ పట్టినప్పుడు, దానిని 'నాటౌట్'గా ప్రకటించారు. ఆ సంఘటనను ప్రస్తావించిన ఇర్ఫాన్ పఠాన్, ఆకాష్ చోప్రా వంటి మాజీ క్రికెటర్లు అంపైర్ నిర్ణయం పట్ల తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. అయితే, టీవీ అంపైర్ భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. క్యాచ్ పట్టిన వెంటనే బంతి తన నియంత్రణలోకి వచ్చిందని, క్యాచ్ పూర్తయిన తర్వాతే స్లైడింగ్ జరిగిందని చెబుతూ జాసన్ హోల్డర్ తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు.

## థర్డ్ అంపైర్ నిర్ణయం సరైనదే

గుజరాత్ టైటాన్స్?తో మ్యాచ్?లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ రజత్ పాటీదార్ క్యాచౌట్ ప్రస్తుతం క్రీడావర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పాటీదార్ ఇచ్చిన క్యాచ్?ను అందుకునే ప్రయత్నంలో గుజరాత్ ఫీల్డర్ జేసన్ హోల్డర్ కింద పడ్డాడు. ఆ సమయంలో బంతి నేలను తాకినట్లు వీడియోలో కనిపించింది. అయితే థర్డ్ అంపైర్ దీనిని ఔట్?గా ప్రకటించడంతో వివాదం చెలరేగింది. దీనిపై ఒక్కొక్కరు ఒక్కోలా స్పందిస్తున్నారు. తాజాగా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా దీనిపై మాట్లాడాడు.అశ్విన్ యూట్యూబ్ ఛానెల్?లో మాట్లాడుతూ, థర్డ్ అంపైర్ నిర్ణయంపై తన అభిప్రాయం షేర్ చేసుకున్నాడు. అంపైర్ నిర్ణయం సరైందేననిఅన్నాడు. అయితే ఆర్సీబీ తరఫున చూస్తే పాటీదార్? దురదృష్టవశాత్తు ఔటయ్యాడని అనిపిస్తుందని, అదే గుజరాత్ టైటాన్స్ తరఫున చూస్తే అది క్లియర్ ఔట్?గా కనిపిస్తుందని అన్నాడు.


అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA







## ఓటిటిలోకీ ఎంట్రీ ఇచ్చిన రాకాస

యంగ్ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో, నయన్ సారిక హీరోయిన్‌గా నటించిన హారర్ కామెడీ చిత్రం రాకాస ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేసింది. దర్శకురాలు మానస శర్మ తెరకెక్కించిన ఈ చిత్రం థియేటర్లలో మంచి స్పందన అందుకున్న తర్వాత డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. చిన్న సినిమాగా వచ్చినప్పటికీ, మంచి నిర్మాణ విలువలు, వినోదాత్మక కథతో ప్రేక్షకులను ఆకట్టుకున్న 'రాకాస' ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ వేదికగా నేటి నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో మిస్ అయిన వారు ఇప్పుడు ఈ సినిమాను ఇంటి వద్దే ఆస్వాదించే అవకాశం పొందుతున్నారు. ఈ సినిమా హారర్ ఎలిమెంట్స్‌తో పాటు కామెడీ మేళవింపుతో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించబడింది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్, పిల్లలతో కలిసి చూసేందుకు సరదాగా ఉండే కంటెంట్‌గా ఇది నిలుస్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

## గందరగోళంలో పడేసేలా..జెట్లీ మూవీ

మత్తు వదలరా' సిరీస్ చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు రితేశ్ రానా. ఇప్పుడు సత్యతో కలిసి ఆయన రూపొందించిన సినిమా 'జెట్లీ'. ప్రజాపతి (అజయ్) వ్యాపారవేత్త. రూ.15 వేల కోట్ల బ్యాంకింగ్ స్కామ్‌కు పాల్పడి.. దేశం వదిలి దుబాయ్ పారిపోతాడు. దీంతో కేంద్ర హోం మంత్రి మేల్కోటి (శ్రీనివాస్ వడ్లమాని) అతన్ని అరెస్ట్ చేసి తిరిగి దేశానికి రప్పించే బాధ్యతను భారత ఇంటెలిజెన్స్‌కి అప్పజెప్తాడు. అయితే, అప్పటికే జజీరా సిండికేట్‌తో పాటు ఇంకొంత మంది శత్రువుల నుంచి తన ప్రాణాలకు ముప్పు ఉందని తెలియడంతో.. ప్రజాపతి స్వయంగా లొంగిపోయినట్లు నటించి, ఆ తర్వాత తప్పించుకోవాలని ఓ ప్రణాళిక రచిస్తాడు. అతన్ని దుబాయ్ నుంచి కొచ్చికి ప్రత్యేక విమానంలో తీసుకొస్తుండగా.. ఆ స్కామ్‌లో భాగమైన మిగతా వ్యక్తులు తనని చంపేందుకు ఓ ప్రణాళిక రచిస్తారు. ఇలా భారత ఏజెంట్స్ నుంచి తప్పించుకోవాలని ప్రజాపతి.. అతన్ని చంపాలని శత్రువులు ప్రయత్నిస్తున్న తరుణంలో ఆ విమానంలోకి గతం మర్చిపోయిన స్థితిలో డాక్టర్ వేదవ్యాస్ (సత్య) పాత్ర ఎంట్రీ ఇస్తుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అసలు వేదవ్యాస్ ఎవరు? తన వల్ల ప్రజాపతి ఎస్కేప్ ప్లాన్ ఎలా తలకిందులైంది? ప్రజాపతి శత్రువుల్ని అతనెందుకు అడ్డుకున్నాడు? ఆఖరికి ఆ విమానం సేఫ్‌గా కొచ్చిలో ల్యాండ్ అయిందా? లేదా? ఈ కథలో ఏజెంట్ శివానీ రాయ్ (రియా సింఘా), సినీ సుడోకు ఆడుకునే వెన్నెల కిశోర్ పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటి? అన్నది సినిమా చూసి తెలుసుకోవాలి. 'మత్తు వదలరా', 'హ్యాపీ బర్త్‌డే' సినిమాలు చూసిన వారికి రితేశ్ కామెడీ స్టైల్, తన చిత్రాల్లోని పాత్రలు ఎంత గమ్మత్తుగా ఉంటాయన్నది తెలిసే ఉంటుంది. ఈ 'జెట్లీ' కూడా పూర్తిగా అదే మీటర్‌లో సాగే టిపికల్ కామెడీ కథతో.. చిత్రమైన క్యారెక్టరైజేషన్లతో నిండి ఉంటుంది. ఈ కథంతా పూర్తిగా ఓ విమానంలోనే జరుగుతుంటుంది. బ్యాంకింగ్ స్కామ్‌కి పాల్పడిన ఓ బిజినెస్‌మ్యాన్‌ని ప్రాణాలతో చట్టం ముందు నిలబెట్టాలని రా ఏజెంట్స్.. అతన్ని దారిలోనే చంపేయాలని శత్రువులు.. వీళ్లందరి ప్రణాళికల్ని తారుమారు చేసే హీరో పాత్ర.. ఇలా లైన్‌గా చూసినప్పుడు కథంతా ఆసక్తిరేకెత్తించేలా అనిపిస్తుంది. కానీ, రితేశ్ దీన్ని తెరపై ఆవిష్కరించిన తీరే కాస్త గందరగోళంగా అనిపిస్తుంది.

## బాలయ్యతో సినిమాకు శేఖర్ కమ్ముల యత్నం?

టాలీవుడ్‌లో కొన్ని కాంబినేషన్ల గురించి మొదట వినగానే ఆశ్చర్యంగా అనిపిస్తాయి. కానీ అవి నిజమైతే మాత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించే అవకాశం ఉంటుంది. ఇప్పుడు అలాంటి అరుదైన కాంబినేషన్ గురించి ఫిల్మ్ నగర్ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. క్లాస్ సినిమాల దర్శకుడిగా పేరొందిన శేఖర్ కమ్ముల, మాస్ హీరో నందమూరి బాలకృష్ణతో సినిమా చేయబోతున్నారనే వార్త ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. శేఖర్ కమ్ముల సినిమాలు అంటే సహజత్వం, భావోద్వేగాలు, సమాజానికి సంబంధించిన అంశాలు ప్రధానంగా కనిపిస్తాయి. 'ఆనంద్', 'గోదావరి', 'హ్యాపీ డేస్' వంటి చిత్రాలతో ఆయన క్లాస్ దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 'లీడర్' సినిమా ద్వారా రాజకీయ నేపథ్యంతో కూడిన కథను కూడా బలంగా చూపించారు. మరోవైపు బాలకృష్ణ అంటే హై వోల్టేజ్ యాక్షన్, గంభీరమైన డైలాగ్స్, మాస్ ఎలిమెంట్స్ గుర్తుకొస్తాయి. ఈ ఇద్దరి స్టైల్ పూర్తిగా భిన్నమైనప్పటికీ, అదే ఈ కాంబినేషన్‌పై ఆసక్తిని పెంచుతోంది. ఇటీవల శేఖర్ కమ్ముల కథల ఎంపికలో కొత్త కోణాలను ప్రయత్నిస్తున్నారని టాక్. ఇక బాలయ్య కూడా వరుస విజయాలతో ఫామ్‌లో ఉండటంతో పాటు, కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా సమాజానికి సందేశం ఇచ్చే బలమైన కథలో నటించాలని ఆసక్తి చూపుతున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో శేఖర్ కమ్ముల చెప్పిన ఒక పవర్‌ఫుల్ కథాంశం బాలయ్యను ఆకట్టుకుందని చెబుతున్నారు. ఈ సినిమా ఒక పొలిటికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. ఇందులో బాలకృష్ణ ఒక వ్యవస్థను ప్రశ్నించే నాయకుడిగా లేదా సమాజంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగే పాత్రలో కనిపించవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. శేఖర్ కమ్ముల భావోద్వేగాల మేళవింపు, బాలయ్య శక్తివంతమైన తెరపైన ప్రెజెన్స్ కలిస్తే ప్రేక్షకులకు ఒక కొత్త అనుభవం లభించడం ఖాయం అని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ అధికారికంగా ప్రకటిస్తే మాస్, క్లాస్ ప్రేక్షకులిద్దరినీ థియేటర్లకు రప్పించే శక్తి ఈ కాంబోకు ఉందని విశ్లేషకులు అంటున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల 'రాస్తారోకో'





## పోలీసులకు, రైతులకు మధ్య తీవ్ర వాగ్వాదం

**అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మార్కెట్ యార్డుల్లో ధాన్యం పోసి నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని రామన్నపేట రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలంటూ రామన్నపేట ఎమ్మార్వో కార్యాలయం వద్ద హైవేపై భారీ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు, రైతులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకముందే వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలి అని, రైతు పండించిన పంటలో క్వింటాల్‌కు 5-6 కిలోల ధాన్యం కట్ చేస్తున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. తగినంత మంది హమాలీలను, లారీలను అందుబాటులో ఉంచాలి అని , ధాన్యం తూకం వేసిన 24 గంటల్లోపు రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వం రైతు డిక్లరేషన్ అమలు చేస్తామని చెప్పి, ఇప్పుడు రైతులను అరిగోస పెడుతోంది. రైతుబంధు ఊసే లేదు. వెంటనే అధికారులు స్పందించి ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం సేకరించాలి అని ఈ సందర్భంగా తెలియజేశారు ?ఈ కార్యక్రమంలో రైతులు పిట్ట కృష్ణారెడ్డి, ముద్రబోయిన శ్రీశైలం, గుండాల మల్లేష్, భూర్ర సైదులు, కొమ్మనబోయిన ఆదినారాయణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మార్వో వచ్చి తమకు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని రైతులు భీష్మించుక కూర్చున్నారు.

## పారిశుధ్య పనులు అత్యవసరంగా చేపట్టాలి - మంత్రి, మేయర్ ఆదేశాలు





**అక్షరకలం నల్గొండ**

నల్లగొండ నగరం లో ఆదివారం సంభవించిన భారీ గాలివాన ప్రభావంతో నల్గొండ నగరంలో తలెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు యంత్రాంగం రంగంలోకి దిగింది. నగరంలోని పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగి పడడం, ఫ్లెక్సీలు, బ్యానర్లు కూలిపోవడం, డ్రైన్లు మూసుకుపోవడంతో పారిశుధ్య పరిస్థితిని సమీక్షించేందుకు మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర సోమవారం ఉదయం 36, 37వ డివిజన్లలో క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శుభ్రత పనులను వేగవంతం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. గాలివాన వల్ల రహదారులపై పడిపోయిన శిథిలాలను తక్షణమే తొలగించి, రవాణాకు ఆటంకం లేకుండా చూడాలని సూచించారు. 36, 37 డివిజన్లలో రోడ్ స్వీపింగ్, డోర్ టు డోర్ చెత్త సేకరణ పనులను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. నీరు నిల్వ అయ్యే ప్రాంతాలను గుర్తించి వెంటనే క్లియర్ చేయాలని, అవసరమైతే గల్ఫర్ యంత్రాలను ఉపయోగించి బ్లాక్ అయిన డ్రైన్లను శుభ్రం చేయాలని శానిటరీ జవాన్లను ఆదేశించారు.:రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, నగరంలోని ప్రధాన, ఉప డ్రైన్లలో పేరుకుపోయిన సిల్ట్‌ను (మట్టిని) పూర్తిగా తొలగించి, నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. నగర ప్రజలకు ఆరోగ్యపరమైన ఇబ్బందులు కలగకుండా, గాలివాన మిగిల్చిన వ్యర్థాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలి. వర్షాకాలం ముంచుకొస్తున్న తరుణంలో డ్రైన్ల డిసిల్టింగ్ పనుల్లో నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో శానిటరీ సూపర్వైజర్ జి. శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రదీప్ రెడ్డి, శానిటరీ జవాన్లు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిటకే పాలన

## దేవరకొండలో 'ప్రజావాణి' ప్రారంభం

### సమస్యల పరిష్కారానికి 30 రోజుల గడువు

### ఆర్డీఓ రమణారెడ్డి

**అక్షరకలం దేవరకొండ**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి డివిజన్ కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'ప్రజావాణి' కార్యక్రమాన్ని సోమవారం నుండి ప్రారంభించినట్లు దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి తెలిపారు. స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును వెంటనే అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని, దరఖాస్తుదారుడికి ఒక ప్రత్యేక ఐడి కేటాయిస్తామని ఆర్డీఓ తెలిపారు. బాధితులు తమకు ఇచ్చిన ఐడి ద్వారా దరఖాస్తు ఏ స్థాయిలో పెండింగ్‌లో ఉందో స్వయంగా తెలుసుకోవచ్చని ఆయన వివరించారు. ప్రజల ఫిర్యాదులను గరిష్టంగా 30 రోజుల్లోపు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రారంభ రోజైన సోమవారం మొత్తం 24 దరఖాస్తులు అందాయి. ఇందులో రెవెన్యూ శాఖ - 16, పంచాయతీరాజ్ శాఖ - 05, విద్యుత్ శాఖ - 03 వచ్చాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయిలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ఈ ప్రజావాణిని నియోజకవర్గ స్థాయి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు అందజేయాలని ఆర్డీఓ కోరారు. ప్రజల సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించకుండా సత్వరమే స్పందించాలని ఆయన ఆదేశించారు.

## దేవరకొండ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో తాగునీటి ఎద్దడి

**9 రోజులుగా అల్లాడుతున్న ప్రజలు**



**అక్షరకలం దేవరకొండ**

దేవరకొండ పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్ నివాసాల్లో తాగునీటి సమస్య జటిలమైంది. గత 9 రోజులుగా మంచినీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మిషన్ భగీరథ నీరు కూడా రాకపోవడంతో పరిస్థితి దారుణంగా తయారైందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలోని యూ , టీ ,డబ్ల్యూ , వి , ఎస్ , ఆర్ బ్లాకులలో నీటి సమస్య అత్యంత తీవ్రంగా ఉంది. గత వారం రోజులకు పైగా చుక్క నీరు రాకపోవడంతో దైనందిన అవసరాలకు కూడా ప్రజలు అల్లాడిపోతున్నారు. మంచినీటి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని నివాసితులు పేర్కొంటున్నారు. ఈ సమస్యపై విసిగిపోయిన స్థానిక నివాసితులు సోమవారం నాడు మున్సిపల్ కమిషనర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. సుల్తానా బేగం, ఎస్.కె. సెహ్రీన్, లక్ష్మి, ఇతర నివాసితులు సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తక్షణమే నీటి సరఫరాను పునరుద్ధరించాలని, తమ ఇబ్బందులను తొలగించాలని వారు కోరుతున్నారు.

## సీనియర్ సిటిజన్స్ యాక్ట్ ను పకడ్బందీగా అమలు చేయాలని ఆర్డీవో కు వినతి

**ప్రజావాణిలో మొట్టమొదటి దరఖాస్తు**

**సానుకూలంగా స్పందించిన భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి**

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**




యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి రెవెన్యూ అధికారి కార్యాలయం లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. మొట్టమొదటి దరఖాస్తు సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో సీనియర్ సిటిజన్స్ యాక్ట్ -2007 ను పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్డీవో తీర్పును, ఆదేశాలను అమలు చేయని వారిపై పోలీసులు కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. సీనియర్ సిటిజన్స్ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగలేక, కన్న కొడుకుల, కోడళ్ళ ఆదారణ కు నోచుకోక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన అన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి సీనియర్ సిటిజన్స్ యాక్ట్ పై సమీక్షా సమావేశం నిర్వహించి, కేసులు పెండింగ్ లో లేకుండా చూడాలని ఆయన ఆర్డీవో కృష్ణారెడ్డి ని కోరారు. భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి తక్షణమే స్పందించి తప్పని సరిగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని, ఆర్డీవో ఆదేశాలు అమలు చేయని వారిపై మండల తహసీల్దార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ ( ఎస్ హెచ్ ఓ)లకు పిర్యాదు చేయాలని ఆయన సూచించారు. ఆర్డీవో కార్యాలయం లో జరిగిన ప్రజావాణి లో మొట్టమొదటి దరఖాస్తును అందజేసిన సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ ను ఆర్డీవో కృష్ణారెడ్డి అభినందించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో భువనగిరి డీఏఓ రాధా, భువనగిరి తహసీల్దార్ జగన్, బీబీనగర్ తహసిల్దార్ శ్యాం సుందర్ రెడ్డి, డిప్యూటీ డీ ఎం హెచ్ ఓ డాక్టర్ సుమన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపల్ కమిషనర్ గా చంద్ర ప్రకాష్ రెడ్డి భాద్యతల స్వీకరణ

**ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి పిలుపుతో భువనగిరి కమీషనర్ గా వచ్చినట్లు ప్రచారం**

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ నూతన కమిషనర్ గా కే. చంద్ర ప్రకాష్ రెడ్డి సోమవారం భాద్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన రామలింగం బదిలీ పై వెళ్ళగా , ఆయన స్థానంలో కొండల్ రెడ్డి ఇంచార్జి కమీషనర్ గా కొనసాగారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రస్తుత కమీషనర్ కే. చంద్ర ప్రకాష్ రెడ్డి ని స్వయంగా భువనగిరి కి రప్పించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది.




## నేతన్నలు ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ చేయకూడదు

**రఘునాథ పురం లో ఉచిత వైద్య శిబిరం**

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

నేతన్నలకు ఆరోగ్య భద్రతను అందించే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా సోమవారం రాజాపేట మండలం రఘునాథపురం గ్రామములో చేనేత కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం ఏర్పాటం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో జనరల్ ఫిజిషియాన్, ఆర్థో మరియు కంటి పరీక్షలు నిర్వహిశీచారు. ఈ మెడికల్ క్యాంపులో 99 మంది చేనేత కార్మికులకు చికిత్స చేశారు. 17 మందిని తదుపరి చికిత్స కొరకు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ భువనగిరికి రెఫర్ చేయడం జరిగింది. శిబిరాన్ని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వంశీ కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమములో మండల వైద్యాధికారి డాక్టర్ మోస్సెస్ రాజ్ (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ కిరణ్ (ఆర్థోపెడిక్), డాక్టర్ నబీలా (ఆప్తమాలజిస్ట్), సూపర్వైజర్ విజయలక్ష్మి , చైతన్య, మానస, ఉషారాణి హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, కవిత , టీబి సూపర్వైజర్ జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ నటేష్, ఎక్సరే టెక్నీషియన్ ఉమేష్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## దళిత క్రైస్తవుల హక్కుల పై అవగాహన సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

దళిత క్రైస్తవుల హక్కులు, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ పై అవగాహన కొరకు ఈనెల 9న నిర్వహించే సదస్సు ఏర్పాట్లను సోమవారం సంఘం నాయకులు పరిశీలించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రములోని అంబేద్కర్ నగర్ లో గల ఐటీసీ చర్చిలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు జాన్ జహంగీర్, ఆలేరు అద్యక్షులు పీటర్ బాబు, జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్, ఆలేరు కార్యదర్శి స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ సమావేశాన్ని బహిష్కరించిన అధికార పార్టీ కౌన్సిలర్లు

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**



భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెళ్ళపల్లి శ్రీవాణి, ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ, పట్టణాభివృద్ధి కి ఆటంకంగా మారుతున్నారని అధికార పార్టీ కౌన్సిలర్లు సోమవారం జరిగిన మున్సిపల్ సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సమావేశ మందిరం కు వెళ్ళే దారిలో మెట్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. 2026- 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దాదాపు 11 కోట్లు రూపాయలను, వార్డుల మౌలిక సదుపాయాలు కొరకు నిధులు కేటాయించక పోవడంతో అధికార పార్టీ కౌన్సిలర్లు మున్సిపల్ సమావేశాన్ని బహిష్కరించి, నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ సమావేశాన్ని బహిష్కరించిన కౌన్సిలర్ల లో కాంగ్రెస్ పార్టీకి చెందిన పోలిశెట్టి అనిల్ కుమార్, బొంతల నరసింహా, జంగిటి వినోద్ కుమార్, గుర్రాల సంతోష (శ్రీనివాస్ ), ఫాల్య వెంకటేష్ లు ఉన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## గోపాలమిత్రుల సమస్యలను పరిష్కరించాలి..డిఎల్డిఎ అధికారి కి వినతి



**అక్షరకలం నల్గొండ**

నల్గొండ జిల్లా కేంద్రంలోని పశుగణాభివృద్ధి సంస్థ ( డిఎల్డిఏ ) కార్యాలయంలో సోమవారం జిల్లా గోపాలమిత్రుల సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కార్యనిర్వాహణాధికారి డాక్టర్ రాజశేఖర్ కు వినతి పత్రం సమర్పించారు. తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ సందర్భంగా గోపాలమిత్రులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కావటి యాదయ్య మాట్లాడుతూ గోపాలమిత్రులకు నెలకు రూ. 26,000 కనీస వేతనం చెల్లించాలి. విధి నిర్వహణలో ప్రమాదం జరిగితే రూ. 10 లక్షల ప్రమాద బీమా, అలాగే రూ. 5 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలి. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న గోపాలమిత్రులకు పూర్తిస్థాయి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఖాళీగా ఉన్న ఔట్సోర్సింగ్ పోస్టులను సీనియర్ గోపాలమిత్రులతో భర్తీ చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఇటీవల విడుదల చేసిన కొత్త మార్గదర్శకాలు గోపాలమిత్రుల విధులకు ఆటంకం కలిగించేలా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిబంధనలను ఏకపక్షంగా అమలు చేయకుండా, గోపాలమిత్రుల సంఘం ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. "క్షేత్రస్థాయిలో పశువుల సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న గోపాలమిత్రుల సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోవాలి. మా డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కావటి యాదయ్యతో పాటు ప్రధాన కార్యదర్శి నూక మల్లేష్, సహాయ కార్యదర్శి కదిరే జానయ్య, సభ్యులు బొడ్డుపల్లి నరసింహ, జెల్లెల రవి, శ్రీను, కె. ప్రభాకర్, వెంకట్ రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**అక్షర కలం,(చౌటుప్పల్):**



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో అబ్ధిదారులకు అందించారు.ఈ నేపథ్యంలో గంగాముల తండా లబ్ధిదారులు కారంటోటు విజయ, కరంటోతు శోభా,లకు గంగముల తండా సర్పంచ్ సర్పంచ్ కారంటోతు లచ్చు నాయక్ స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ జుబేర్,జిపి వెంకన్న,శ్రీనివాస్,వివిధ గ్రామాల సర్పంచులు,వార్డు మెంబర్లు, లబ్ధిదారులు,ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

## పీఏసీఎస్ చైర్మన్ గా ఆలకుంట్ల నాగరత్నం రాజు

### ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నల్లగొండ గొల్లగూడ పిఏసిఎస్ చైర్మన్ గా బాధ్యతల స్వీకరణ

### మంత్రి కోమటిరెడ్డి సహకారంతో రైతుల సంక్షేమానికి కృషి

**అక్షరకలం నల్గొండ**

నల్లగొండ గొల్లగూడ పిఏసిఎస్ చైర్మన్ గా ఆలకుంట నాగరత్నం రాజు ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోల్లగూడ పీఏసీఎస్ నుండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తూ రైతులకు సకాలంలో ఋణాలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. రైతులకు సేవ చేయడం ఎంతో అదృష్టం అని వారికి ఎలాంటి కష్టాలు ఎదురు కాకుండా రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేయడం



జరుగుతుందని పేర్కొన్నారు.సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తూ సొసైటీని మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు సిబ్బంది మరియు అభిమానులు చైర్మన్ ను పూల మాలలు, బోకే,శాలువాతో అభినందిస్తూ సన్మానించారు.కాగా పిఏసిఎస్ చైర్మన్ ల పదవి కాలం గతంలోనే ముగియగా వారి పదవికాలాన్ని మరోసారి పోడగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# నారాయణపురంలో లోకమాత కల్యాణం

### కనుల పండువగా శ్రీ గంగా భవాని కళ్యాణ మహోత్సవం

### భక్తిశ్రద్ధలతో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, ముద్దంగుల నరసింహ్మా

**అక్షరకలం చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం, గంగాభవాని దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో శ్రీ గంగా భవాని కళ్యాణ మహోత్సవము ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిధులుగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముద్దంగుల నరసింహ్మా హాజరై కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని గంగా భవాని దేవాలయ కమిటీ చైర్మన్ రాసమల్ల వీరస్వామి, రాసమల్ల ఆంజనేయులు అతిథులను శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,వార్డు సభ్యులు మందుగుల బాలకృష్ణ,సూరపల్లి వెంకటేష్,సిరిపంగ ప్రశాంతి రమేష్, దేవాలయం కమిటీ గంగబోయిన గోపాల్,రాసమల్ల దశరథ,బొమ్మన బోయిన రవి,రాసముల కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి రాజు గౌడ్,బద్దుల మురళి యాదవ్, మరగొని శంకర్ గౌడ్,యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి కొండ నవీన్ గౌడ్,బద్దుల యాదగిరి యాదవ్,పెద్దగోనిగిరి గౌడ్, గంగాభవాని దేవాలయ కమిటీ, గంగపుత్ర సంఘం సభ్యులు,భక్తులు, గ్రామ ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల "పరిష్కారమే" పరమావధి

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

### 30 రోజుల్లోపు సమస్య కొలిక్కి రావాల్సిందే

### పరిష్కార వివరాలు ఫిర్యాదుదారులకు తెలపాలి

### నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ, చండూరు డివిజన్లలో వినతుల స్వీకరణ

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**






పాలనలో వేగం, పారదర్శకత, బాధ్యతను పెంపొందించడంతోపాటు, వివిధ పథకాల లబ్ధిని లబ్ధిదారులు పొందడంలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రజల సమస్యల సత్వరమే పరిష్కరించే విషయమై రాష్ట్రప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. అలాంటి ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులన్నింటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని డివిజన్ స్థాయి వరకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సోమవారం జిల్లాలోని నల్గొండ, దేవరకొండ, చండూరు, మిర్యాలగూడ డివిజన్లలో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వెంటనే పరిష్కరించాలని, ఒకవేళ ఆలస్యం అయితే 30 రోజుల్లో తప్పనిసరిగా పరిష్కారం చూపాలని, పరిష్కరించిన ఫిర్యాదుల విషయాన్ని ఫిర్యాదుదారులకు తెలియజేయాలని, అన్ని ఫిర్యాదులను ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ ఫిర్యాదులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఏదైనా పరిష్కారం కానీ, సాధ్యం కానీ ఫిర్యాదు ఉంటే ఫిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత సంబంధిత శాఖ అధికారి పై ఉందని అన్నారు. ఒకవేళ వారి పరిధిలో పరిష్కారం కానివి జిల్లా స్థాయికి పంపించాలని చెప్పారు. ప్రజలు వారి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో కూడా ఫిర్యాదులను సమర్పించవచ్చని, వ్యయ ప్రయాసల కోర్చి జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజావాణి ఫిర్యాదులపై తీసుకున్న చర్యల నివేదికను ఎప్పటికప్పుడు కలెక్టర్ కార్యాలయానికి పంపించాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు.సోమవారం నాటి ఫిర్యాదులలో వ్యక్తిగత అంశాలతో పాటు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, పింఛను తదితర అంశాలపై ఫిర్యాదులను సమర్పించారు. కాగా ఈ సోమవారం జిల్లా ప్రజావాణి కి రెవెన్యూ శాఖకు సంబంధించి (52) ఇతర శాఖలకు సంబంధించి (58) ఫిర్యాదులు వచ్చాయి.

**డివిజన్ల వారీగా....**

నల్గొండ డివిజన్ కు సంబంధించి మొదటి రోజు (15) ఫిర్యాదులు రాగా, రెవిన్యూ డిపార్ట్మెంట్ కి సంబంధించి 13, పంచాయతీరాజ్ కి సంబంధించి- 2 ఫిర్యాదులు వచ్చినట్లు నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి తెలిపారు. మిర్యాలగూడ డివిజన్ కు సంబంధించి 22 ఫిర్యాదులు రాగా, రెవెన్యూ కు-9, బీసీ సంక్షేమ శాఖ కు -1,గృహ నిర్మాణ -1,మున్సిపల్-1 సర్వే ల్యాండ్ రికార్డ్స్ -1, పోలీసు-1, ఎంపీడీవో -1 ఫిర్యాదులు వచ్చినట్లు మిర్యాలగూడ ఇన్చార్జి సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. చండూరు రెవెన్యూ డివిజన్ కు సంబంధించి (4) ఫిర్యాదులు రాగా, వ్యవసాయ శాఖకు-1, గృహ నిర్మాణ శాఖకు-1, రెవెన్యూ శాఖకు-2 ఫిర్యాదులు వచ్చాయని చండూరు ఆర్డీవో శ్రీదేవి తెలిపారు. అత్యధికంగా దేవరకొండ డివిజన్ లో ( 25) ఫిర్యాదులు స్వీకరించినట్లు దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి తెలిపారు. ఇందులో రెవెన్యూ కు సంబంధించి- 17, పంచాయతీరాజ్ కు -5 ఎలక్ట్రిసిటీ -1, హౌసింగ్ -1, ట్రైబల్ వెల్ఫేర్ కు సంబంధించి-1 ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన వెల్లడించారు. జిల్లా స్థాయి ప్రజావాణి కి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ బస్తాలు అందుబాటులో ఉంచాలి

### జిల్లా కలెక్టర్ సీ.హెచ్. ప్రియాంక.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 04)**






వరి కొనుగోలు కేంద్రాల లో అవసమైన్నని గన్నీ బస్తాలను అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. కేంద్రాలలో వరి ధాన్యం తడిస్తే సంబంధిత అధికారిదే పూర్తి బాధ్యత అని ఆమె తేల్చి చెప్పారు. సోమవారం కలెక్టర్ మరికల్ మండలం తీలేర్ వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రానికి ఇంత వరకు ఎంత మంది. రైతులు ఎన్ని బస్తాల ధాన్యం తీసుకువచ్చారని, ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారని సీ.ఈవో ను అడిగి తెలుసుకున్నారు. కొంత మంది రైతులు తమకు గన్ని బస్తాలు ఇవ్వలేదని, కేంద్రంలో గన్ని బస్తాలు ఎక్కువ ఉంచాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని ఆమె సూచించారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కేంద్రంలో ధాన్యం తడిసి పోకుండా టార్పాలిన్లు ఉంచుకోవాలన్నారు. తమకు ఇంతవరకు అధికారులు టార్పాలిన్లు ఇవ్వలేదని, తామే ఇంటి నుంచి తీసుకువచ్చి సాయంత్రం ధ్యానం పై కప్పి వేస్తున్నామని కొందరు రైతులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కేంద్రానికి సరిపడా టార్పాలిన్లను తెప్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# సాగు బాగున్నా.. రైతు బతుకు భారమే..!





## విద్యా, వైద్య ఖర్చులే రైతన్నను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అవగాహన సదస్సులో వర్సిటీ వీసీ జానయ్య

## ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని వెల్లడి

## నేల విషతుల్యంతో మానవ మునగడకే ముప్పని హెచ్చరిక

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

రాష్ట్రంలో వ్యవసాయ రంగం గణనీయమైన ప్రగతిని సాధించినప్పటికీ, సాగు చేస్తున్న రైతు మాత్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారనిజయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఆందోళన వ్యక్తం చేశారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సాగు ఖర్చుల కంటే విద్య, వైద్యంపై పెరిగిన భారమే రైతులను అప్పుల ఊబిలోకి నెడుతోందని విశ్లేషించారు.

### 60 శాతం ఆదాయం విద్య, వైద్యానికే..

కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం, రైతు తన కుటుంబ ఆదాయంలో సుమారు 60 శాతం కేవలం విద్య, వైద్యంపైనే వెచ్చిస్తున్నారు. సాగు కోసం చేస్తున్న ఖర్చు 30 నుండి 32 శాతం మాత్రమేనని ఆయన తెలిపారు. పెరిగిన ఈ జీవన వ్యయాల వల్ల రైతులు అప్పులపాలై, ఆవేదన భరించలేక ప్రతి అరగంటకు దేశంలో ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### విషతుల్యమవుతున్న నేల.. ముంచుకొస్తున్న ఆరోగ్య ముప్పు..

రైతులు అవసరానికి మించి ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడటం వల్ల నేల ఆరోగ్యం క్షీణిస్తోందని విసి హెచ్చరించారు. నేలలో 2 నుండి 3 శాతం ఉండాల్సిన సేంద్రియ పదార్థం ప్రస్తుతం కేవలం 0.1 నుండి 0.2 శాతానికి పడిపోయింది. ఇతర రాష్ట్రాల్లో హెక్టారుకు 200 కిలోల యూరియా వాడుతుంటే, తెలంగాణలో 400 కిలోలు వాడుతున్నారు. దీనికి కేంద్రం ఇస్తున్న 92శాతం సబ్సిడీ కూడా ఒక కారణం. కలుషితమైన ఆహారం వల్ల కిడ్నీ, లివర్ సంబంధిత వ్యాధులు, క్యాన్సర్, సంతానోత్పత్తి సమస్యలు తలెత్తుతున్నాయి. పిచ్చుకలు, పక్షులు కూడా కనుమరుగవుతున్నాయని ఆయన గుర్తు చేశారు.

### వరిని తగ్గించి..

ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాల్సిన ఆవశ్యకత ఏర్పడింది.? తెలంగాణలో గతంలో ఉన్న 1.5 కోట్ల ఎకరాల సాగు విస్తీర్ణం ఇప్పుడు 2.2 కోట్ల ఎకరాలకు పెరిగిందని వీసీ తెలిపారు. తెలంగాణలో గతంలో ఉన్న 16 లక్షల బోర్ల సంఖ్య ప్రస్తుతం 31 లక్షలకు చేరడంతో వరి సాగు విపరీతంగా పెరిగిందని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 280 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండుతోంది. మన అవసరాలకు మించి 60 లక్షల మెట్రిక్ టన్నుల అదనపు దిగుబడి వస్తోంది. ఏటా 5 లక్షల హెక్టార్ల చొప్పున మొత్తం 20 లక్షల హెక్టార్లలో వరి సాగును తగ్గించాలని తెలిపారు.

### పరిష్కార మార్గాలు..

వరికి బదులుగా పప్పు దినుసులు, కూరగాయలు పండించాలి. ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం బోనస్ అందించాలి. మార్కెటింగ్ కోసం మహిళా స్వయం సహాయక సంఘాలు, కో-ఆపరేటివ్ సొసైటీలను అనుసంధానం చేయాలి. ప్రత్యామ్నాయ పంటలు వేసే రైతులకు క్వింటాల్‌కు బోనస్ ఇవ్వాలి. రైతు భరోసా 12వేలకు అదనంగా మరో 6-8 వేలు ప్రోత్సాహకం అందిస్తే పంట మార్పిడి విజయవంతమవుతుందని తెలిపారు.

### 55,000 మంది రైతులకు అవగాహన...

"ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 55,000 మంది రైతులకు శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారని, ఈ ఏడాది మొత్తం 1,600 గ్రామాల్లో 2.40 లక్షల మందికి చేరువ కావడమే లక్ష్యమని ఆయన వివరించారు. ఈ మార్పును ఒక సామాజిక ఉద్యమంగా మార్చేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలను భాగస్వామ్యం చేస్తున్నట్లు విసి వెల్లడించారు. ఈ సమావేశం లో వ్యవసాయ పరిశోధనా స్థానం, కంపసాగర్ అధిపతి డా. ఎన్. లింగయ్య, శాస్త్రవేత్తలు డా. జి. శివప్రసాద్ కె. సంధ్యారాణి, వ్యవసాయ పాలిటెక్నిక్ జి. స్వాతి, కృషి విజ్ఞాన కేంద్రం, కంపాసాగర్ శాస్త్రవేత్తలు ఎ. రాములమ్మ, టి. హిమబిందు, సాయిప్రియఅభ్యుదయ రైతులు కె. శ్రీనివాసరావు, అంజిరెడ్డి, కె. సోమయ్య, వి. ఆంజనేయులు, రామాంజనేయులు, శ్రీనవీన్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**అక్షర కలం,(చౌటుప్పల్):**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో అబ్ధిదారులకు అందించారు.ఈ నేపథ్యంలో గంగాముల తండా లబ్ధిదారులు కారంటోటు విజయ, కరంటోతు శోభా,లకు గంగముల తండా సర్పంచ్ సర్పంచ్ కారంటోతు లచ్చు నాయక్ స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ జుబేర్,జిపి వెంకన్న,శ్రీనివాస్,వివిధ గ్రామాల సర్పంచులు,వార్డు మెంబర్లు, లబ్ధిదారులు,ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

## నేడు ఉద్యాన రైతులకు అవగాహన సదస్సు

**అక్షరకలం నల్గొండ**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేడు ఉద్యాన రైతులకు అవగాహన కోసం నల్లగొండ నియోజక వర్గం సదస్సును ధర్వేశిపురం లో నిర్వహిస్తున్నట్టు నల్గొండ నియోజకవర్గ ఉద్యాన అధికారి పిన్నపురెడ్డి అనంతరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు కనగల్, నల్లగొండ, మాడుగుల పల్లి, తిప్పర్తి మండలాల చెందిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సదస్సులో ఆయిల్ ఫామ్ సాగు తో పాటు ఉద్యాన పంటల సాగు, ప్రత్యామ్నాయ పంటల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ సదస్సుకు ఉద్యాన శాఖ అధికారులతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు హాజరై రైతులకు ఉద్యానపంటల సాగు గురించి తెలియజేస్తారన్నారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతుల ప్రయోజనం కోసం నిర్వహిస్తున్న ఈ సదస్సుకు పెద్ద ఎద్దుల రైతులు రావాలని కోరారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 04:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, వి రాములు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం గంగారం గ్రామపంచాయతీ సర్పంచ్ జాడి రాజ్ కుమార్ గ్రామంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు వినియోగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన బల్మూరి పద్మ తనకు చెన్నూరు మున్సిపాలిటీలోని గేర్ర కాలనీలో ఇల్లు ఉందని, ఈ ఇంటిని ఇతరుల పేరిట నమోదు చేసి అక్రమానికి పాల్పడుతున్నారని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం రామ్ నగర్ కు చెందిన అంజయ్య తన కుమారుడికి పుట్టుకతో మూగ, చెవుడు ఉన్నాయని, యుడిఐడి కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండల కేంద్రానికి చెందిన లక్ష్మణ్ తమ గ్రామంలో మిషన్ భగీరథ నీరు రావడం లేదని, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదని తెలుపుతూ సమస్యను పరిష్కరించాలని దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం వెల్గనూర్ గ్రామానికి చెందిన గడి కొప్పుల పద్మ తనకు గ్రామ శివారులో గల భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై తగు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.. చెన్నూరు పట్టణం శ్రీనగర్ కాలనీకి చెందిన అఫ్రోజ్ నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అంతకుముందు బెల్లంపల్లి డివిజన్ పరిధిలో బెల్లంపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో నోడల్ అధికారిగా రాజస్వ మండల అధికారిని నియమించి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరించిన 30 రోజులలోగా పరిష్కరించాలని, లేని పక్షంలో తిరస్కరణ, అందుకు గల కారణాలతో దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల సంబంధిత వివరాలను పోర్టల్ లో నమోదు చేసి అర్జీదారులకు రసీదు అందించాలని, దరఖాస్తుదారులు ప్రజావాణి పోర్టల్ లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి వచ్చే ప్రజలకు త్రాగునీరు, కుర్చీలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నల్గొండలో విషాదం

### ఎస్.ఎల్.బి.సి కాల్వలో పడి ఇరిగేషన్ ఈఈ మృతి

**అక్షరకలం నల్గొండ**

నల్గొండ పట్టణంలో తీవ్ర విషాదం నెలకొంది. విధి నిర్వహణలో భాగంగా సైట్ విజిట్‌కు వెళ్లిన ఓ నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) ప్రమాదవశాత్తు కాల్వలో పడి మృతి చెందారు. మృతుని భార్య మద్దెపూరి ప్రవళిక ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు నల్లగొండ రూరల్ ఎస్సై సైదా బాబు తెలిపారు. రూరల్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ పట్టణంలోని రవీంద్ర నగర్‌కు చెందిన మద్దెపూరి సతీష్ చంద్ర (52), తండ్రి రాజమల్లు, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో, ఆయన అధికారిక పని నిమిత్తం చందనపల్లి గ్రామ శివారులోని ఎస్ఎల్బిసి (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ) ప్రాంతాన్ని పరిశీలించడానికి వెళ్లారు. ఈ క్రమంలో కాలువ గట్టుపై నడుస్తుండగా ఆయన అదుపుతప్పి ప్రమాదవశాత్తు నీటిలో



పడిపోయారు. సతీష్ చంద్రకు ఈత రాకపోవడంతో, నీటి ప్రవాహంలో మునిగి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుని భార్య మద్దెపూరి ప్రవళిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్గొండ రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య ప్రవళిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాము. ప్రమాదవశాత్తు కాలువలో పడి మరణించినట్లు ప్రాథమికంగా నిర్ధారించాము. ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగుతోందని ఎస్సై సైదా బాబు తెలిపారు. ఒక బాధ్యతాయుతమైన అధికారి ఇలా ప్రమాదానికి గురై మరణించడంతో ఇరిగేషన్ శాఖలోనూ, రవీంద్ర నగర్ కాలనీలోనూ విషాద ఛాయలు అలముకున్నాయి.

## ఘనంగా బీరప్ప కళ్యాణ మహోత్సవం....

- ముఖ్యఅతిథి హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.....

**మెదక్ /కౌల్చారం, మే 04(అక్షర కలం):-**

మెదక్ జిల్లా కౌల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామంలో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న బీరప్ప పండుగ సోమవారం బీరప్ప కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి చిన్న ఘనాపూర్ గొల్ల కురుమ సంఘం సభ్యులు



శాలువాతో ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీరప్ప కళ్యాణ మహోత్సవం జరగడం ఎంతో సంతోషకరమని ఆమె అన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆమె తెలిపారు. ఇంత గొప్ప కళ్యాణ మహోత్సవం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కౌల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ డిసిసి చైర్మన్ ఎస్ నరేందర్ రెడ్డి, రాజీపేట బాగా రెడ్డి, కౌల్చారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు యాభన్నగారి రవితేజ రెడ్డి, కౌల్చారం మండలం యువత విభాగం అధ్యక్షులు తుంకలపల్లి సంతోష్ రావు, తుక్కాపూర్ ఉపసర్పంచ్ ఆరె రవీందర్, చిన్న ఘనాపూర్ మాజీ సొసైటీ చైర్మన్ రంగారెడ్డి, విట్టల్ రెడ్డి, వరిగుంతం సంతోష్ కుమార్, కౌల్చారం మండలం బి ఆర్ ఎస్ వి వైస్ ప్రెసిడెంట్ బైకరి శ్రీకాంత్, మంగలి శంకర్, గొల్ల కురుమ పెద్దలు సాతెల్లి లచ్చయ్య, ఏసు, మల్లేశం, కృష్ణ, సాతెల్లి ఎల్లం, గుల్ల కురుమ సంఘ యువకులు, చిన్న ఘనాపూర్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 04:**

2025-26 యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా, వెనుకబడిన



తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడా యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు తో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాలలో రక్షణ చర్యలు తీసుకోవాలని, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. రైతులు తమ ధాన్యం కుప్పలను ఎత్తు ప్రదేశాలలో ఉండేలా చూడడంతో పాటు గాలి తీవ్రతకు టార్పాలిన్ కవర్లు ఎగిరిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తేమ, ప్యాడి క్లీనర్ యంత్రాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.

# వెన్నచేడ్‌లో రైతు వారం ఘనంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికకు ప్రజల మద్దతు వెల్లువ

గండీడ్, మే 4 , అక్షర కలం :




గ్రామీణాభివృద్ధికి బలమైన పునాది వేసే 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వెన్నచేడ్ గ్రామంలో సోమవారం నిర్వహించిన "రైతు వారం" కార్యక్రమం ఉత్సాహభరితంగా, ఘనంగా జరిగింది. గ్రామంలోని రైతు వేదిక ఈ సందర్భంగా రైతులతో కళకళలాడింది. గ్రామ సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, కొట్టాల చిన్నయ్యతో పాటు వెన్నచేడ్ క్లస్టర్‌కు చెందిన పలు గ్రామాల సర్పంచులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వ్యవసాయం ఆధారంగా జీవనం సాగిస్తున్న రైతుల సమస్యలు, అవసరాలు, సవాళ్లు వంటి అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. రైతులకు ఉపయోగపడే ప్రభుత్వ పథకాలు, పంటల సాగులో నూతన సాంకేతిక పద్ధతులు, నీటి వినియోగం, ఎరువుల సరైన వినియోగం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఒక్కొక్కటిగా వినిపించగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ గుర్రాల నవనీత చెన్నయ్య హామీ ఇచ్చారు. గ్రామ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంలో రైతుల భాగస్వామ్యం కీలకమని, ప్రభుత్వ లక్ష్యాలు ప్రజల సహకారంతోనే సాకారం అవుతాయని నాయకులు స్పష్టం చేశారు. రైతు వారం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వ్యవసాయ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు తమ అభిప్రాయాలను పంచుకుంటూ, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు. గ్రామీణాభివృద్ధి దిశగా ఈ కార్యక్రమం ఒక మంచి అడుగు అని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ రైతు వారం కార్యక్రమం వెన్నచేడ్ గ్రామంలో రైతులకు నూతనోత్సాహాన్ని నింపడంతో పాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికకు ప్రజల మద్దతును స్పష్టంగా ప్రతిబింబించింది.

# విద్యార్థుల్లో న్యాయ చైతన్యానికి పునాది

మహబూబ్‌నగర్, మే 4 . అక్షర కలం :

సమాజంలో న్యాయ అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా న్యాయ సేవా సంస్థ పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఈ క్రమంలో విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది.




తాజాగా పట్టణంలోని రెండు కళాశాలల్లో నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో చైతన్యాన్ని పెంచాయి. జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి డి. ఇందిరా అధ్యక్షతన వాగ్దేవి జూనియర్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు న్యాయ హక్కులు, ప్రభుత్వ పథకాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. డా. ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ల్యాబ్, డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్ ద్వారా శిక్షణ పొందుతున్న విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్సా ఆధ్వర్యంలో అమలవుతున్న బాలల అనుకూల న్యాయ సేవల పథకం, మానసికంగా వెనుకబడిన పిల్లల కోసం ప్రత్యేక న్యాయ సేవలు, అలాగే ప్రతి ఒక్కరికీ విద్య హక్కు కల్పించే చట్టం వంటి కీలక అంశాలను వివరించారు. అదేవిధంగా ఆశా, డాన్ పథకాల ద్వారా లభించే ప్రయోజనాలను విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. న్యాయంపై అవగాహన పెరిగితేనే సమాజంలో అన్యాయాలను ఎదుర్కోవడం సులభమవుతుందని, ప్రతి విద్యార్థి తన హక్కులు తెలుసుకుని బాధ్యతాయుత పౌరుడిగా ఎదగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాలేజీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు న్యాయ జ్ఞానం అవసరాన్ని వివరించారు. ఇదే క్రమంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో కూడా మరో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాలీసెట్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థినులకు ప్రత్యేకంగా న్యాయ అవగాహన కల్పించారు. నల్సా పథకాలు, బాలల హక్కులు, ఉచిత న్యాయ సేవలు, చట్టపరమైన రక్షణ అంశాలపై వివరంగా చర్చించారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొని విద్యార్థినులకు చట్టాలపై అవగాహన పెంపొందించడంలో తమ వంతు పాత్ర పోషించారు. విద్యార్థినులు ఆసక్తిగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో న్యాయ చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా, వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విద్యాసంస్థల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# జర్నలిస్టు మధుసూదన్ ధన్యజీవి

## సంతాప సభలో (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి రాంనారాయణ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

ఖమ్మం : జర్నలిస్టుగా సుదీర్ఘ కాలం సేవలందించిన సీనియర్ జర్నలిస్టు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ముఖ్య సమాచార అధికారి మారబోయిన మధుసూదన్ ధన్యజీవి అని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ తెలిపారు. అందరికీ తలలో నాలుకలా వ్యవహరిస్తూ మధుసూదన్ వ్యవహరించారన్నారు. ఇటీవల మృతి చెందిన మారబోయిన మధుసూదన్ సంతాప సభ సోమవారం టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగింది. టియుడబ్ల్యూజె (ఐజెయు) నాయకులు మధుసూదన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సంతాప సభలో రాంనారాయణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో దశాబ్ద కాలం పాటు మధుసూదన్ ఆంధ్రజ్యోతి ప్రతినిధిగా విశిష్ట సేవలు అందించారని, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వార్తల ద్వారా కృషి చేశారన్నారు. ఖమ్మంజిల్లా జర్నలిస్టు సమాజంతో మమేకమైన మధుసూదన్ ఎందరికో ఆత్మీయుడిగా ఉన్నారన్నారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర నాయకునిగా నల్గొండ జిల్లా కార్యదర్శిగా పనిచేసి యూనియన్ బలోపేతం కోసం కృషి చేశారని రాంనారాయణ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ముఖ్య సమాచార అధికారిగా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన సఫలీకృతులయ్యారన్నారు. జర్నలిస్టులు వృత్తి బాధ్యతలతో పాటు కుటుంబం, ఆరోగ్య విషయాలపై దృష్టిసారించాలని రాంనారాయణ కోరారు. ఈ సభలో ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు





కనకం సైదులు, -యూనియన్ నాయకులు ఎస్కె మోహినుద్దీన్, వై. మాధవరావు, టిజెఎఫ్ నాయకులు గుద్దెటి రమేష్బాబు ప్రసంగించగా జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి సత్యనారాయణ, నగర కార్యదర్శి ఎన్. జనార్ధనాచారి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పుట్టుకలోనే పెరుగుతున్న ఆటీజం ముప్పు..!

## ప్రతి 50 మందిలో ఒకరికి ఆటీజం --- భవిష్యత్తులో ప్రతి 10 మందిలో ఒకరికి ప్రమాదం

## పర్యావరణ కాలుష్యం, గట్ ఆరోగ్య లోపాలే ప్రధాన కారణాలు: డా. చంద్రశేఖర్ తొడుపునూరి, డా. కళా రమ్య

మహబూబ్‌నగర్/, మే 4, అక్షర కలం :



గత నాలుగు నుంచి ఐదు దశాబ్దాల్లో ఆటీజం కేసులు తీవ్రంగా పెరుగుతున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పుట్టే ప్రతి 50 మంది పిల్లల్లో ఒకరు ఆటీజం బారిన పడుతుండగా, రాబోయే రెండు దశాబ్దాల్లో ఈ సంఖ్య ప్రతి 10 మందిలో ఒకరికి చేరే ప్రమాదం ఉందని అంచనా వేస్తున్నారు. రిస్ ప్లేస్ ఆటిజం రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ డా. చంద్రశేఖర్ తొడుపునూరి, డైరెక్టర్ డా. కళా రమ్య వెల్లడించిన వివరాల ప్రకారం---పర్యావరణ కాలుష్యం, గట్ ఆరోగ్య లోపాలు ఆటీజం పెరుగుదలకు కీలక కారణాలుగా మారుతున్నాయి. వ్యవసాయంలో వాడే రసాయనాలు, పరిశ్రమల వ్యర్థాలు, తాగునీటిలో కలిసే కాలుష్యాలు, నాన్‌స్టిక్ పాత్రల నుంచి విడుదలయ్యే హానికర పదార్థాలు, ఆహార పరిరక్షణలో ఉపయోగించే రసాయనాలు శరీరంలో చేరి 'బయో అక్యుమిలేషన్'కు దారితీస్తున్నాయి. ఈ విషపదార్థాలు గర్భస్థ శిశువుల నాడీ వ్యవస్థ అభివృద్ధిని దెబ్బతీస్తూ ఆటీజం ప్రమాదాన్ని పెంచుతున్నాయని నిపుణులు స్పష్టం చేశారు. అలాగే గట్ మైక్రోబయోమ్ దెబ్బతినడం వల్ల మెదడు అభివృద్ధి, రోగనిరోధక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతోందని తెలిపారు.

### ప్రారంభంలోనే నివారణే కీలకం..!

పర్యావరణ విషతుల్యతను తగ్గించడం, గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ద్వారా ఆటీజం ప్రబల్యాన్ని తగ్గించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వాలు కాలుష్య నియంత్రణ, ఆహారం-నీటి భద్రతపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

### ఎఫ్ఎమ్‌టీతో ఆశాజనక ఫలితాలు..!

అటిస్టిక్ పిల్లల్లో కనిపించే మలబద్ధకం, జీర్ణ సమస్యలు గట్-బ్రెయిన్ యాక్సిస్ లోపాలకు సంకేతమని చెబుతున్నారు. ఈ సమస్యల పరిష్కారంగా ఫికల్ మైక్రోబయోటా ట్రాన్స్‌ప్లాంటేషన్ (ఫీమీ) చికిత్సను రిస్ ప్లేస్ ఇన్స్టిట్యూట్ దేశంలో తొలిసారిగా అందిస్తోంది. ఈ విధానంతో ఆటీజం లక్షణాల్లో 30 నుంచి 40 శాతం వరకు మెరుగుదల కనిపిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక స్టూల్ బ్యాంక్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

### భవిష్యత్తులో 80% వరకు రికవరీ ఆశ..!

మెదడులో నిర్దిష్ట ప్రాంతాలకు సిగ్నలింగ్ అణువులను లక్ష్యంగా చేసుకుని అందించే ఆధునిక చికిత్సలపై పరిశోధనలు కొనసాగుతున్నాయని, ఇవి భవిష్యత్తులో 70 నుంచి 80 శాతం వరకు ఫలితాలు ఇవ్వగలవని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ఈ పరిశోధనలు పూర్తి కావడానికి కనీసం ఒక దశాబ్దం సమయం పట్టే అవకాశం ఉందన్నారు.

### గ్రామాల వరకూ అవగాహన అవసరం..!

ఆటీజం కారణాలు, నివారణ మార్గాలపై ప్రజల్లో అవగాహన తక్కువగా ఉందని, గర్భధారణకు ముందే నివారణ సాధ్యమనే విషయాన్ని గ్రామీణ స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకుని ప్రజల్లో అవగాహన పెంపొందించాలని రిస్ ప్లేస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి పి. లాలూ ప్రసాద్ కోరారు. ఈ విషయమై మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్‌కు సంస్థ ప్రతినిధులు మెమొరాండం సమర్పించారు.

# ప్రజల నమ్మకానికి అద్దం -- ప్రజావాణి

## వినతులపై వెంటనే స్పందన... అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

## బాధితులకు త్వరిత న్యాయం లక్ష్యం: ఎస్పీ డి. జానకి

మహబూబ్‌నగర్, మే 4 (అక్షర కలం):



ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చేపడుతున్న 'ప్రజావాణి' కార్యక్రమం ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తోందని జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపిఎస్ తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. వినతులను స్వయంగా స్వీకరించిన ఎస్పీ, ప్రతి ఫిర్యాదుదారుని ఓర్పుతో విని సమస్యల స్వరూపాన్ని వివరంగా తెలుసుకున్నారు. కుటుంబ వివాదాలు, భూవివాదాలు, మోసపూరిత వ్యవహారాలు, వివిధ రకాల నేర సంబంధిత ఫిర్యాదులు ఈ సందర్భంగా అందాయి. ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులు, విభాగాధిపతులతో ఫోన్ ద్వారా మాట్లాడి కేసులను ఆలస్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. బాధితులు తిరిగి తిరిగి కార్యాలయాల చుట్టూ తిరగకుండా, సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాముఖ్యతతో పరిగణిస్తూ, వాటిపై సమగ్ర విచారణ జరిపి న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, బలహీన వర్గాలకు సంబంధించిన కేసుల్లో మరింత సున్నితంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజల నమ్మకమే పోలీస్ శాఖకు బలమని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి పోలీసు అధికారి బాధ్యత అని ఎస్పీ తెలిపారు. పోలీస్ సేవలు ప్రజలకు చేరువ కావాలంటే ఇలాంటి కార్యక్రమాలు మరింత ప్రభావవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ... "ప్రజావాణి కేవలం వినతులు స్వీకరించే కార్యక్రమం కాదు. ఇది ప్రజల బాధలను అర్థం చేసుకుని తక్షణ పరిష్కారం చూపించే బాధ్యతాయుత వేదిక. ప్రతి ఫిర్యాదు వెనుక ఒక కుటుంబం, ఒక నమ్మకం ఉంటుంది. ఆ నమ్మకాన్ని నిలబెట్టడం పోలీస్ శాఖ కర్తవ్యంగా భావిస్తున్నాం. ప్రజలకు న్యాయం అందే వరకు చర్యలు ఆగవు" అని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌కు ప్రజావాణి మార్గదర్శకంగా నిలుస్తుందని ఎస్పీ పేర్కొన్నారు.

# అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :



ఆవులు, దూడల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పశువుల రవాణాకు సంబంధించిన నిబంధనలు, చట్టపరమైన అంశాలపై గో రక్షణ కమిటీ తో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... గో రక్షకుల పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు వుంటాయని అన్నారు.పశువుల అక్రమ రవాణాను గమనిస్తే, వెంటనే 8712659111 కు, స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం అందించి సహకరించాలన్నారు.ఇప్పటికే జిల్లా సరిహద్దులో ఏడు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించి, పట్టుబడిన పశువులను దగ్గరలోని గోశాలలకు తరలించాలని ఆదేశించామన్నారు. ఆవులు, దూడల అక్రమ రవాణా, అమ్మకం లేదా వధకు వ్యతిరేకంగా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని అన్నారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా జంతువుల కదలికలను పర్యవేక్షించడానికి అధికారులు మూడు షిఫ్టులలో చెక్‌పాయింట్‌లను ఏర్పాటు చేసారని అన్నారు. పశువుల రవాణాదారులు అందరూ పశు వైద్యుల నుండి చెల్లుబాటు అయ్యే ధృవపత్రాలు, అధికారిక రవాణా రసీదులను కలిగి ఉండాలన్నారు. శాంతిని కాపాడటానికి జంతు సంక్షేమ నిబంధనలను పాటించడానికి పరిపాలనకు సహకరించాలని సంబంధిత వర్గాలందరికీ విజ్ఞప్తి చేశారు. ఏమైనా సమస్యలుంటే స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, మహేష్, సిఐ లు పాల్గొన్నారు

# మోడీ నాయకత్వంలో తిరుగులేని శక్తిగా భారతీయ జనతా పార్టీ

జగిత్యాల మే 4 (అక్షర కలం)

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ అజంతా పార్టీ దేశంలో తిరుగులేని శక్తిగా అవతరించిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నలువాల తిరుపతి అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరగగా భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాలలో అఖండ మెజారిటీతో విజయం సాధించడం పట్ల జగిత్యాల బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక తాసిల్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి సంబరాలు జరుపుకుని స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నలువాల తిరుపతి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి అందిస్తున్న అవినీతి రహిత సుపరిపాలన వల్లనే దేశంలోని అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో అస్సాం, పశ్చిమబెంగాల్, పుదుచ్చేరి రాష్ట్రాలలో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బూత్ స్థాయి కార్యకర్తల కృషి వల్లనే ఎన్నికలు జరుగుతున్న ప్రతి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# నూతన సిఐకి ప్రజా ప్రతినిధుల శుభాకాంక్షలు

--- చండూరు సీఐ టీ.రామును మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచులు



అక్షరకలం,చండూరు

చండూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన టి. రామును సోమవారం పలువురు ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉడతలపల్లి మాజీ సర్పంచ్ కావలి ఆంజనేయులు, సర్పంచులు కావలి శివాని సురేష్ (ఉడతలపల్లి), బొమ్మల సుగుణ శంకర్ (బోడంగిపర్తి), దాసరి అలివేలు స్వామి (దోనిపాముల), అనిత జానారెడ్డి (తిమ్మారెడ్డిగూడెం) మరియు ఉడుతలపల్లి ఉపసర్పంచ్ సిలుముల రజిత రమేష్ తదితరులు పాల్గొని సీఐకి శుభాకాంక్షలు తెలిపారు. స్థానికంగా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు తమ పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# ఇల్లందు తాహసిల్దార్ కార్యాలయం ముందు న్యూడెమోక్రసీ పార్టీ శ్రేణుల ధర్నా.

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. అవునూరి మధుడిమాండ్.




అక్షర కలం / ఇల్లెందు.

ఇల్లందు మండలంలోని పలు ప్రాంతాలలో కురిసిన అకాల వర్షం వలన పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లెందు తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు,ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇల్లందు మండలంలో విపరీతమైన ఈదురుగాలులతో మామిడి కాయలు నేలమట్టమయ్యాయని,మొక్కజొన్న పంటలు పూర్తిగా తడిసి తీవ్ర నష్టాన్ని కలిగించాయని ఆవేదన వ్యక్తం చేశారు.నష్టపోయిన పంటలను యుద్ధ ప్రాతిపదికన అధికారులు సర్వేచేసి తగిన నష్టపరిహారాన్ని రైతులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు, నాయకులు కొక్కు సారంగపాణి,ఎండి. రాసుద్దీన్,పూనెం రంగన్న, మోకాళ్ళ రమేష్,కల్తి వెంకటేశ్వర్లు,వాంకుడోత్ మోతిలాల్,బానోత్ సంతు,మోకాళ్ళ కృష్ణ,గుర్రం యాదగిరి, జరుపుల రమేష్, మంగీలాల్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 19 ఫిర్యాదులు

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 04)



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి. హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను అదనపు కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న అదనపు కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 19 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ధాన్యం కొనుగోలు కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలి:: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు కొనుగోలు కేంద్రాలను నిరంతరం సందర్శిస్తూ సమగ్ర పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్ మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, అకాల వర్షాల ప్రభావం నేపథ్యంలో వరి ధాన్యం కొనుగోలు అంశంపై సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యం వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద ముందస్తు జాగ్రత్తలు



తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతుల ఖాతాల్లో సకాలంలో చెల్లింపులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు ప్రక్రియను ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా నిర్వహించాలని ఆదేశించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అనంతరం సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయా శాఖల అధికారులు కొనుగోలు కేంద్రాలను తరచూ సందర్శించి పరిస్థితులను సమీక్షిస్తూ నివేదికలు సమర్పించాలని తెలిపారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలను ఓపీఎంఎస్ (ాఅశ్రీఱఅవ ాతీశీఛబతీవవవత్ మీఋఋన్రవవవత్ ాఎర్వఎ)లో నమోదు చేసి, వారికి సకాలంలో చెల్లింపులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో తగిన సదుపాయాలు కల్పించి, ధాన్యం రక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, శాఖల మధ్య సమన్వయం పెంచి పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సరైన ప్రణాళికతో కొనుగోలు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, డి.ఆర్.డి.ఓ, డి.సి.ఓ మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# రెండు రాష్ట్రాల నృత్య పోటీల కర పత్రాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్.

అక్షర కలం / ఇల్లందు.



కీర్తిశేషులు బాల అండ్ సాయి జ్ఞాపకార్థం వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో వి బి సి సి యూత్ సహకారంతో ఇల్లందులో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల నృత్య పోటీల కరపత్రాన్ని సోమవారం ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ , 13వ వార్డ్ కౌన్సిలర్ దండు సారయ్య10 వ వార్డు కౌన్సిలర్ మెరుగు కార్తీక్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి డాన్స్ పోటీలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. కళలు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడటమే కాకుండా, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుండి వచ్చే యువతకు తమ ప్రతిభను నిరూపించుకునే మంచి వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. అలాగే నిర్వాహకులు చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు గెలుపోటములను పక్కనపెట్టి తమ ప్రతిభను ప్రదర్శించాలని, క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలని సూచించారు. ఈ డాన్స్ పోటీలు 2026 జూన్ 14 (ఆదివారం) ఉదయం 9:00 గంటల నుండి ప్రారంభమవుతాయని పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు, పాల్గొనే కళాకారులందరికీ భోజన సదుపాయం కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్య నియమాలు: పాల్గొనేవారు తమ పాటలను పెన్ డ్రైవ్ లేదా మొబైల్‌లో తీసుకురావాలని క్లాసికల్ డ్యాన్స్ గరిష్ఠ సమయం -- 5 నిమిషాలు ఫోక్ ఓ వెస్ట్రన్ డ్యాన్స్ గరిష్ఠ సమయం -- 4 నిమిషాలు ప్రతి విభాగంలో కనీసం 10 ఎంట్రీలు ఉంటేనే బహుమతులు ఇవ్వబడతాయన్నారు. ఈ పోటీలను విజయవంతం చేయడానికి ఇల్లందుతో పాటు రెండు రాష్ట్రాలకు చెందిన కళాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# రసాయన శాస్త్రంలో రమేష్ గౌరకు పీహెచ్.డీ.

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి రమేష్ గౌర డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'మెథిమజోల్, లెవోడోపా, మిటాపివాట్ సల్ఫేట్, వారెనిక్లిన్ టార్ట్రేట్ అనే క్రియాశీల ఔషధ పదార్థాల వినూత్న సంశ్లేషణ పద్ధతుల అభివృద్ధి'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎస్.సురేంద్ర బాబు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ రమేష్ చేసిన డాక్టరల్ పరిశోధన, కీలకమైన ఫార్మాస్యూటికల్ సమ్మేళనాల కోసం సమర్థవంతమైన, సురక్షితమైన, ఆర్థికంగా లాభదాయకమైన సంశ్లేషణ మార్గాలను రూపొందించడంపై దృష్టి సారించినట్టు తెలిపారు. డాక్టర్ రమేష్ నాలుగు ముఖ్యమైన క్రియాశీల ఔషధ పదార్థాల (ఏపీఐల) కోసం నూతన, విస్తరించదగిన ప్రక్రియలను అభివృద్ధి చేసి, తద్వారా దిగుబడి, మలినాల నియంత్రణ, ప్రక్రియ భద్రత, పారిశ్రామిక సాధ్యతను గణనీయంగా మెరుగుపరిచినట్లు వివరించారు. ముఖ్యంగా, ఆయన చేసిన కృషిలో మెథమజోల్ కోసం క్వాలిటీ బై డిజైన్ (క్యూబీడీ) ఆధారిత పటిష్టమైన ప్రక్రియ, లెనోడోపా కోసం సరళీకృత రెండు దశల సంశ్లేషణ, మిటాపివాట్ సల్ఫేట్ కోసం ఆప్టిమైజ్ చేసిన బహుళ దశల మార్గం, అధిక స్వచ్ఛత, నియంత్రణ సమ్మతిని నిర్ధారించే వేరెనిక్లిన్ టార్ట్రేట్ కోసం నైట్రోసమైన్ రహిత మార్గం ఉన్నాయని రుజువు చేశాడన్నారు.అధునాతన విశ్లేషణాత్మక లక్షణాల మద్దతుతో ఆయన చేసిన పరిశోధన, ఔషధ తయారీకి ఆచరణాత్మక, పరిశ్రమకు సంబంధించిన పరిష్కారాలను అందిస్తూ, ప్రాసెస్ కెమిస్ట్రీ రంగంలో విలువైన పురోగతికి దోహదపడుతుందని తెలిపారు.డాక్టర్ రమేష్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి.....

– జిల్లా అదనపు కలెక్టర్ నగేష్....



మెదక్ /కొల్చారం మే04(అక్షరకలం):-

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజావాణి హాల్లో ప్రజలనుంచి వినతులను స్వీకరించారు.ఆర్డీవో స్థాయిలో ప్రజావాణి కార్యక్రమంనిర్వహించారు. ఆర్డీవో మెదక్ లో -9 ఆర్డీవో తూప్రాన్ 2 ఆర్డీవో నర్సాపూర్ లో 2 దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్లో 45 దరఖాస్తులు స్వీకరించారు. పెన్షన్లు 15, ధరణి 15, ఇతర 15 దరఖాస్తుల స్వీకరించారు. తక్షణమే దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# గండీడ్‌లో బీజేపీ విజయోత్సవ సంబరాలు ఘనంగా



గండీడ్, మే 4, అక్షర కలం : పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ సాధించిన విజయాల సందర్భంగా గండీడ్ మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు ఘనంగా విజయోత్సవాలు నిర్వహించాయి. మండల అధ్యక్షుడు కె. విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుతూ విజయ దుందుభి మోగించారు. పార్టీ జెండాలు ఎగురవేస్తూ నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈ విజయాలు కేవలం మూడు రాష్ట్రాలకే పరిమితం కాదని, దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. "నేడు బెంగాల్, అస్సాం... రేపు తెలంగాణ" అనే నినాదంతో కార్యకర్తలు ఉత్సాహంగా ముందుకు సాగారు. తెలంగాణలో కూడా కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శంకర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి మల్కయ్య, ఉపాధ్యక్షుడు భద్రేశ్వర్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు భారీగా పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా యాసంగి వరి ధాన్యము కొనుగోలు చేపట్టాలి.......

– రాష్ట పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి......

మెదక్ /కొల్చారం మే04(అక్షర కలం):-

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యాసంగి వరి ధాన్యము కొనుగోలు చేయాలనీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తశీ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివారయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రబాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దుద్దిలా శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టిఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషన్ ఇలంబర్తి తో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి విడియో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్టంలో అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పలిన్ కవర్లు, అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తున్నందున రైతులు తమ ధాన్యం కుప్పలను ఎత్తు ప్రాంతంలోఉంచుకోవాలన్నారు. గాలులకు టార్పాలిన్ కవర్లు ఎగిరి పోతున్నాయని రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు వాతావరణ శాఖ హెచ్చరికలను రైతులకు తెలియ జేయలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగు నీరు, షామియానా, ఓ ఆర్ ఎస్, ప్యాకెట్లు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మైచర్ యంత్రాలు ఆటో మేటిక్ ప్యాడి క్లెనర్ లు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు పంపించాలన్నారు. ఎక్కడ కుడా జాప్యం చేయకుడదన్నారు. హమిలిలు, వాహనాల కొరత రాకుండా సర్దుబాటు



చేసుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రాలకు గ్రామ స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు పర్య వేక్షించాలన్నారు. మే నెల చివరి కల్లా 80% ధాన్యము కొనుగోళ్ళు పూర్తి చేయాలన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని విడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన విడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కొనుగోలు కేంద్రంలో మైచర్ యంత్రం, ఆటో మేటిక్ ప్యాడి క్లేనర్స్ అందుబాటులోఉంచాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి 100 చొప్పున టార్పలిన్ కవరు అందించాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. హమాలీల కొరత, వాహనాల కొరత లేకుండా స్థానికంగా వున్నాహమాలిలను




,వాహానాలను సర్దు బాటు చేసుకోవాలన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చర్యలుతిసుకుంటామన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకుతరలించాలన్నారు. ఎక్కడ కుడా జాప్యం జరుగకూడదన్నారు. సమన్వయంతో పని చేసి యాసంగి వరి ధాన్యం కొనుగోలు పూర్తీ చేయాలన్నారు. ఎక్కడ నిర్లక్ష్యం వహించాకుదన్నారు. ఈ విడియో కాన్ఫరెన్స్ లో రవాణశాఖ మార్కెటింగ్ శాఖ , పౌర సరఫరాల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు


# వేసవి ముంగిట ఎంపీ వరాల జల్లు

**ప్రజల దాహార్తి తీర్చేందుకు 43 చేతిపంపుల ఏర్పాటుకు పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శ్రీకారం**

**రూ. 34.40 లక్షల ఎంపీ లాడ్స్ నిధులు మంజూరు**

**యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం: భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల పరిధిలోని పలు మండలాల్లో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నడుం బిగించారు. ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా తన ఎంపీ లాడ్స్ (ప్రూూూణూ) నిధుల నుంచి రూ.34.40 లక్షలతో కొత్త చేతిపంపుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ఏడాది మార్చిలోనే పలుచోట్ల చేతిపంపులు ఏర్పాటు చేయించగా.. 2025-26 ఆర్థిక సంవత్సర నిధులతోనే సత్తుపల్లి, మధిర, పాలేరు, వైరా, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 20 మండలాల్లో ఈ పనులను చేపట్టేందుకు జిల్లా యంత్రాంగానికి ఆయన ఆదేశాలు జారీ చేశారు.

**మండలాల వారీగా నిధుల కేటాయింపు ఇలా..**

ఉభయ జిల్లాల వ్యాప్తంగా మొత్తం 20 మండలాల్లో చేతిపంపుల ఏర్పాటు పనులను చేపట్టనున్నారు. ఏన్కూరు మండలంలో అత్యధికంగా 6 చేతిపంపుల కోసం రూ.4.80 లక్షలు మంజూరు చేయగా, లక్ష్మీదేవిపల్లి మండలంలో 5 చేతిపంపుల కోసం రూ. 4 లక్షల నిధులను కేటాయించారు. సింగరేణి మండలంలో 4 పంపులకు రూ. 3.20 లక్షలు, చంచుపల్లి, సుజాతానగర్, అశ్వారావుపేట మండలాల్లో 3 చేతిపంపుల చొప్పున ఒక్కో మండలానికి రూ.2.40 లక్షల నిధులు అందనున్నాయి.అదేవిధంగా వైరా, బోనకల్, మధిర, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, దమ్మపేట మండలాల్లో ఒక్కో మండలంలో రెండేసి చేతిపంపుల చొప్పున రూ. 1.60 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఇక కొణిజర్ల, ముదిగొండ, తల్లాడ, నేలకొండపల్లి, ఎర్రుపాలెం, కల్లూరు, కొత్తగూడెం, చంద్రుగొండ మండలాల్లో ఒక్కో చేతిపంపు ఏర్పాటుకు రూ. 80 వేల చొప్పున నిధులను కేటాయించారు. ఈ నిధులన్నీ కూడా గ్రామీణ నీటి సరఫరా విభాగం (=ఔొ) ద్వారా ఖర్చు చేయనున్నారు.

**యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి: ఎంపీ రఘురాం రెడ్డి**

ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మొత్తం 43 పనులకు వెంటనే పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు చేయాలని ఎంపీ రఘురాం రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు.వేసవి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా..ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలు, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో నీటి సమస్య తలెత్తకుండా ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మాలలను వేధించిన దాడులు చేసిన సహించేది లేదు.

**జిల్లా అధ్యక్షులు రమణమూర్తి.**




**అక్షర కలం / ఇల్లెందు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ని మాలలను వేధింపులకు గురిచేసిన, దాడులకు పాల్పడ్డ సహించేది లేదని జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రమణమూర్తి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతి, జిల్లా కార్యదర్శి రమేష్, ఇల్లందు పట్టణ అధ్యక్షులు సాల్మన్ రాజు, బాధితుడు జ్ఞాన సుందరం లు హెచ్చరించారు. సోమవారం స్థానిక ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జెకె కాలనీ సంజయ్ నగర్ రహదారి ప్రక్కన నివసిస్తున్న మెడికల్ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి జ్ఞాన సుందరాన్ని అదే ప్రాంతంలో నివసిస్తున్న అంజిబాబు, అతని భార్య రాజకుమారిలు మానసిక వేధింపులకు గురి చేస్తున్నారని వారి వద్ద ట్యూషన్ కి వస్తున్న పిల్లల ద్వారా సూటిపోటి మాటలు చెప్పిస్తున్నారని వారు తెలిపారు. ఇటీవల జ్ఞాన సుందరం లేని సమయంలో అతనికి సంబంధించిన పది బస్తాల సిమెంటు, పునాది బండలను ఎత్తుకెళ్లి తన ఇంటి ముందు చదును చేసుకున్నారని ఈ విషయాన్ని జ్ఞాన సుందరం పట్టణ సీఐ కి పలు మార్లు ఫిర్యాదు చేశామని ఫలితం లేకపోవడంతో డిఎస్పి కి సైతం ఫిర్యాదు చేశామని వారు సానుకూలంగా స్పందించి మాట్లాడి పంపించారని వారు తెలిపారు. ఇది ఇలా జరుగుతుండగా మరోసారి జ్ఞాన సుందరం ఊరికి వెళ్ళినప్పుడు తన ఇంటి ఆవరణలో పెట్టిన టు వీలర్ లో ని సైలెన్సర్ లో ఇసుక తొ నింపారని ఇంటి ఆవరణ అంతా చెత్తచెదారంతో నింపారని వారు తెలిపారు. ఈ విషయాన్ని సైతం పోలీసులు తెలియ జేశామని వారు పేర్కొన్నారు. ఈ విధంగా జ్ఞాన సుందరం కుటుంబాన్ని మానసికంగా వేధింపులకు గురిచేస్తూ ఇబ్బంది పెడుతున్న భార్యాభర్తలైన అంజిబాబు రాజకుమారిని విచారించి జ్ఞాన సుందరానికి తగిన న్యాయం చేయాలని జాతీయ మాల మహానాడు నేతలు ఇల్లందు ప్రెస్ క్లబ్ ద్వారా పోలీసు వారికి మనవి చేస్తున్నట్లు తెలిపారు. లేనిపక్షంలో పై ఉన్నతాధికారులను కలిసి మానసిక వేధింపులకు గురిచేస్తున్న భార్యాభర్తల పై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకొని జ్ఞాన సుందరానికి తగు న్యాయం చేసేందుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. న్యాయం జరగని పక్షంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఆదేశాల, సూచనల ప్రకారం న్యాయం లభించేంతవరకు పోరాటం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. జ్ఞాన సుందరానికి సంబంధించిన సిమెంటును,బండరాళ్లను ఎత్తుకెళ్లడమే గాక పైనుంచి మానసిక వేధింపులకు గురి చేస్తున్న జెకె, సంజయ్ నగర్ నివాసులైన భార్యాభర్తలు అంజిబాబు రాజకుమారిని ల పై చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని వారు కోరారు. సిమెంటు బండరాలను ఎత్తుకెళ్లిన దాని గురించి సాక్ష్యం కూడా ఉందని మాల మహానాడు నేతలు తెలిపారు. ఇల్లందు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిని పిలిపించి తగు న్యాయం చేయాలని వారు కోరారు.

# నిర్ణీతసమయంలోసమస్యపరిష్కారం. సబ్ కలెక్టర్ , మ్రినాల్ శ్రేష్ట,

**అక్షర కలం / భద్రాచల**



ప్రభుత్వ ఆదేశముల మేరకు డివిజన్ పరిధిలోని మండలాల ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంనిర్వహించడంజరిగినదని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట,అన్నారు.సోమవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు వివిధ సమస్యల కొరకు ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకున్నారని,ఇందులో ముఖ్యంగా రెవిన్యూ సమస్యలు,పింఛన్లు,వివిధ సంక్షేమ పథకాలతో పాటు పలు సమస్యలపై ప్రజలు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత డివిజన్ అధికారులకు పంపుతూ,ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాకాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేసి,నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు చేపట్టాలని,పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల.వెంకటేశ్వర్లు, డీఏవో రాజేంద్రనాథ్,భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా మెగా జాబ్ మేళా...

**.జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**80 కంపెనీల ద్వారా 3200 పైగా ఉద్యోగ అవకాశాలు**

**ఎంపికైన అభ్యర్థులకు మే 23న నియామక పత్రాలు**

**ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**ఎస్ఆర్ గార్డెన్స్లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**











**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్లో సోమవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఐటీ, ఫార్మసీ, బ్యాంకింగ్, మాన్యుఫ్యాక్చరింగ్, మార్కెటింగ్, తదితర రంగాలకు చెందిన 80 కంపెనీలు పాల్గొని సుమారు 3200 పైగా ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.ఈ రోజు ఎంపికైన అభ్యర్థులకు మే 23న నియామక పత్రాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగ యువత ప్రైవేట్ ఉద్యోగాలను నిర్లక్ష్యం చేయకూడదని స్పష్టం చేశారు. మన లక్ష్యాలపై దృష్టి ఉంచుకుంటూనే ప్రస్తుతం లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎక్కువ కాలం నిరుద్యోగిగా ఉండకుండా, ప్రారంభంలో వేతనం తక్కువగా ఉన్నప్పటికీ ఉద్యోగాన్ని స్వీకరించి అనుభవాన్ని సంపాదించు కోవాలని తెలిపారు.ప్రైవేట్ రంగంలో అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ఉండాలని సూచించారు. తనకు తెలిసిన ఒక వ్యక్తి 12 వేల వేతనంతో ఉద్యోగాన్ని ప్రారంభించి 8 సంవత్సరాల్లో లక్షల్లో సంపాదిస్తున్నారని ఉదాహరణగా పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మనకు ఇతర లక్ష్యాలు ఉన్నప్పటికీ ఇలాంటి అవకాశాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఉద్యోగం ప్రారంభిస్తే ఆత్మవిశ్వాసం పెరిగి భవిష్యత్ లక్ష్యాలను సాధించేందుకు దోహదపడుతుందని, అలాగే విలువైన అనుభవం కూడా లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టాస్క్, డీట్, జిల్లా అధికారులు, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఈడీఎం దుర్గాప్రసాద్, డిఫెన్స్ అకాడమీ ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సకాలంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలి. ఐటీడీఏ, పిఓ, బి.రాహుల్,



**అక్షర కలం / భద్రాచలం**

సోమవారం ఐ టి డిఏకార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్,ఎస్ డి సి ఆనంద్ కుమార్,ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఏడిఎంహెచ్వో సైదులు తో కలిసి పిఓ గిరిజనుల నుండి విన్నపాలను స్వయంగా స్వీకరించారు. ఐటీడీఏ ఏజెన్సీఏరియాపరిధిలోనిమండలాలు, గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనులుతమసమస్యలనులిఖితపూర్వకంగా సమర్పించగా,వాటిని శ్రద్ధగావిన్నపిఓసంబంధితశాఖలఅధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. గిరిజనుల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతాయుతంగా పనిచేసి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, గిరిజన వికాసముద్వారాబోర్లువేసుకోవడానికి అనుమతి ఇప్పించుట కొరకు ట్రైగర్ ద్వారా బోరు మోటారు కరెంటుఇప్పించుటకొరకు,నూతనంగా మచ్చ సొసైటీల ఏర్పాటు కొరకు,ఒంటరి మహిళ, వితంతు మహిళా పెన్షన్ ఇప్పించుట కొరకు, పోడు భూముల పట్టాలలో పేర్లుమార్పుకొరకు,కిరాణాషాపులు,ఫ్యాన్సీ స్టోర్ లు పెట్టుకోవడానికి రుణం ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకువైద్యంచేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు,పై చదువులు చదవడానికి ఆర్థిక వేసులుబాటు కల్పించుట కొరకు,ఇందిరమ్మ ఇంట్లో ఇప్పించుట కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలు ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజనులకు విడతలవారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డి టి ఆర్ వో ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ,మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు,ఎల్ టి ఆర్ డిటిమణిధర్,ఏవోసున్నం .రాంబాబు, జేడీఎం హరికృష్ణ,ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ,మేనేజర్ ఆదినారాయణ,హౌసిం గ్ఏఈహేమ ంత్మరియ ఃఇతరవిభాగాలకుచెందిన సిబ్బందిహరిత,జ ోగారావు,వెంకటేశ్వర్లు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల ఆధ్వర్యంలో టిపిఎమ్ ని బహిష్కరించిన కార్మికులు

**ఆ క్షర కలం / బూర్గంపహాడ్**

ఐటీసీ భద్రాచలం పేపర్ బోర్డ్స్ యూనిట్ కార్మికుల న్యాయపరమైన డిమాండ్ల సాధనకై ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల ఆధ్వర్యంలో టిపిఎం మరియు సురక్ష ను బహిష్కరణకు పిలుపునిచ్చారు ఒప్పందం ముగిసి ముప్పైనాలుగురోజులుగడుస్తున్నా,యాజమాన్యం నుండి సరైన స్పందన లేకపోవడంతో కార్మిక లోకం ఆగ్రహంవ్యక్తంచేస్తుందిఈనేపథ్యంలోమే నాలుగో తారీకు సోమవారం నుండిటిపిఎంసురక్షాన్ని బహిష్కరిస్తున్నట్లుప్రకటించారుఐటీసీఅడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ముందు ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మిత్రపక్షాలు ఈ నిర్ణయాన్ని ప్రకటించారు?ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల అధ్యక్షప్రధాన కార్యదర్శులు గోనే.రామారావు, యారం.పిచ్చి రెడ్డి, మాట్లాడుతూ.
కార్మికుల కష్టార్జితంతో లాభాలు గడిస్తున్న యాజమాన్యం,వారి కనీస అవసరాలను గుర్తించకపోవడం శోచనీయం.మా డిమాండ్లు నెరవేరే వరకు ఈ పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు.ఏప్రిల్ నెల లో కొత్త వేతనంతో కూడిన జీతాలు రేపు ఐదో తారీకు ఇవ్వవలసి ఉండగా ఇప్పటివరకు యాజమాన్యం అటు గుర్తింపు సంఘం ఎటువంటిది స్పష్టత ఇవ్వకపోవడంతో కార్మిక లోకం అయోమయంలో ఉందన్నారు కాబట్టి టీపీఎం ను బహిష్కరిస్తూ కఠినమైన నిర్ణయాన్ని తీసుకున్నట్టు ప్రకటించారు అలాగే మరి నిన్న ముప్పై వ తారీకు రిటైర్ అయిన కార్మికులకు కూడా కొత్త రిటర్మెంట్ బెనిఫిట్ పన్నెండు లక్షలు కూడా ఇప్పించాలని వారి డిమాండ్ చేశారు పరిశ్రమ చరిత్రలో టి పి యం ను బహిష్కరించిన ఘనత ఒక్క ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలకే ఉందని కాబట్టి రెండోసారి కూడా ఈ పద్నాలుగో వ వేతన ఒప్పందాన్ని నిరసిస్తూటిపిఎంనుబహిష్కరిస్తున్నామని ప్రకటించారు కార్మికుల న్యాయమైన కోర్కెలను తీర్చడంలో యాజమాన్యం నిర్లక్ష్యంవహిస్తోందని విమర్శించారు.మ్యాన్ పవర్ తగ్గించి పని భారాన్ని పెంచాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి సానుకూల నిర్ణయం తీసుకోకపోతే,రాబోయే రోజుల్లో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా గుర్తింపు సంఘానికి కూడా హెచ్చరిస్తున్నాం వేతన ఒప్పందంపై ఎన్నో ఆశలతో ఉన్న కార్మికులను ఇంకా మోసగించకండి. గతంలో అపోజిషన్గా ఉండి ప్యాకేజ్ సాధనకైగొంతెత్తిఅరిసినసందర్భాలను గుర్తు చేసుకోండి అర్ధనగ్న ప్రదర్శనలతో ఒక్క మాన్ పవర్ కూడా తీయకూడదన్న కార్మికుల ఆవేదన అర్థం చేసుకోండి నూతన కోటర్స్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయండి రిటైర్డ్, వైద్యం,విద్య,బదిలీ కార్మికుల పర్మనెంట్,శ్రీరామనవమికి పేయిడ్ హాలిడే,జాబ్ క్యాలెండర్, డిపార్ట్మెంట్ గ్రేడ్లకై వేచి ఉన్న, తపిస్తున్న కార్మికులను.దృష్టిలో పెట్టుకొనిఇరవైరెండువేలరూపాయల వేతనం తగ్గకుండా ఒప్పందం పూర్తి చేయండి.అలాగే పరిశ్రమ యాభై సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రతి కార్మికునికి పది గ్రాముల గోల్డ్ కాయిన్ బహుమతిగా ఇప్పించండి. మీకు ప్రతికూల పరిస్థితులు ఉంటే రండి కార్మికుల్లోకలవండికార్మికులను న్యాయంచేసేభాగంలోమాతోకలవండి మీకు పూర్తి సహాయసహకారాలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల ఆఫీస్ బేరర్స్ నాయకులు కార్యకర్తలు కార్మికులు తదితరులుపాల్గొన్నారు
?



# పూసల్పహాడ్‌లో వైభవోత్సవం: సంజీవరాయ కొండపై శివాలయం, పోచమ్మ, నంది, బొడ్రాయి ప్రతిష్ఠ ;



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 04)**

నారాయణపేట జిల్లా, మరికల్ మండలం పూసల్పహాడ్ గ్రామంలోని సంజీవరాయ కొండపై నూతన శివాలయం, పోచమ్మ, నంది, బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. గ్రామవాసుల సంఘటిత ప్రయత్నాలతో ఏర్పాటైన ఈ ఆలయం గ్రామ భక్తి స్థానంగా మారనుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.సంజీవరాయ కొండ గ్రామ చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగిన పవిత్ర క్షేత్రం. ఇక్కడి ప్రకృతి సౌందర్యం, ఆధ్యాత్మిక మహిమలు భక్తులను ఆకర్షిస్తున్నాయి. ఈ కొత్త ఆలయ నిర్మాణంతో గ్రామస్తుల దీర్ఘకాలిక కోరిక తీరింది. ప్రతిష్ఠా ముహూర్తంలో వేదాలాపాలు, భజనలు, అభిషేకాలు ఘటించి, భక్తుల ఉత్సాహం అల్లాడింది.కార్యక్రమంలో పూసల్పహాడ్ సర్పంచ్ నాగరాజు గౌడ్ ప్రధాన అతిథిగా పాల్గొని, ఆలయ నిర్మాణంలో గ్రామవాసుల సహకారాన్ని ప్రశంసించారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్, ఎస్.రాజవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు గ్రామీణ అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. మండల అధ్యక్షుడు లంబాడి తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి వై.కృష్ణ రెడ్డి, ఉపసర్పంచ్ రాజా రెడ్డి, సీనియర్ నాయకులు సత్యా రెడ్డి, విష్ణు కాంత్ రెడ్డి, జోగు రామస్వామి, రవి, ఆంజనేయులు కోయిలకొండ రఘు, గూప నర్సిములు తదితరులు పాల్గొన్నారు.ఈ ఆలయం గ్రామంలో ఆధ్యాత్మిక కేంద్రంగా మారి, పర్యాటకులను ఆకర్షిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం విజయవంతం చేసినందుకు గ్రామస్తులు అందరినీ అభినందించారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం....

**- ప్రజావాణిలో బాధితులకు భరోసా కల్పించిన....**

**- మెదక్ జిల్లాఎస్పీ శ్రీనివాస రావు.....**



**మెదక్/ కొల్చారం మే 04(అక్షర కలం):-**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీకి నేరుగా విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడిన ఎస్పీ, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అంశాలపై ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా అధికారులను సంప్రదించాలని ఎస్పీ తెలిపారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం పెరిగిందని ఎస్పీ తెలిపారు.



# రవీంద్ర భారతి లో ఘనంగా జరిగిన క్రాంతిపిత “లహుజీ సాళ్వే” పుస్తక పరిచయ కార్యక్రమం

**హైదరాబాద్ : మే 4,( అక్షర కలం న్యూస్ ):**

తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాహిత్య కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. ఎన్.బాలాచారి అధ్యక్షతన 'క్రాంతిపిత గురువర్య లహుజీ సాళ్వే' పుస్తక పరిచయ కార్యక్రమం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పుస్తకాన్ని మరాఠీ భాష నుంచి తెలుగులోకి గాయక్వాడ్





తులసిదాస్ మాంగ్ అనువాదం చేయగా, తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రచురించింది. ముఖ్య అతిథిగా హాజరైన రచయిత కృపాకర్ పొనుగోటి 'క్రాంతిపిత గురువర్య లహుజీ సాళ్వే' పుస్తకాన్ని పరిచయం చేస్తూ, లహుజీ సాళ్వే స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారితో పోరాడుతూనే తన మార్గదర్శంలో ఎంతోమంది మహనీయులను తీర్చిదిద్ది సమాజోద్ధరణ కోసం కృషి చేశారని, బాలికల విద్యా ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించారని, తొలి మహిళా ఉపాధ్యాయులైన సావిత్రి బాయి ఫాతిమా షేఖ్ లకు కొండంత అండగా నిలబడ్డారని పేర్కొన్నారు. అనంతరం విశిష్ఠ అతిథులుగా హాజరైన రచయిత డా. పసునూరి రవీందర్, ప్రొఫెసర్ వాగేషన్ మాట్లాడుతూ, లహుజీ సాళ్వే పుస్తకాన్ని ప్రతి ఒక్కరు చదవాలని, లహుజీ చరిత్రను పుస్తకంలో ఒక పాఠ్య అంశంగా చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలుగు అనువాదం రచయిత గాయక్వాడ్ తులసిదాస్ మాంగ్ మాట్లాడుతూ లహుజీ సాళ్వే జీవిత చరిత్ర పుస్తకమును తెలుగులో ప్రచురించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ జూపల్లి కృష్ణా రావు గారికి కృతజ్ఞతలు తెలుపుతూ సహకరించిన తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. ఎన్.బాలాచారి గారికి, మారాఠి రచయిత శ్రీ చంద్రకాంత్ వాన్ ఖేడే గారికి, ప్రొఫెసర్ సి.కాశీమ్ సర్ గారికి, శ్రీ బి.ఎస్. రాములు గారికి, రచయిత శ్రీ వాహద్ గారికి మరియు శ్రేయోభిలాషులందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ పి.కృష్ణయ్య (రాష్ట్ర అధ్యక్షులు, ఏరుకుల సంఘం), నవీన్ రాజు (అధ్యక్షులు, యువసేన ), తెలంగాణ సచివాలయం అధికారులు, డా. విశ్వకర్మ (డైరెక్టర్, సింగిడి కల్చరల్ ఆర్గనైజషన్), బాషా సాంస్కృతిక శాఖా ఉద్యోగులు, అమృత్ కళ్యాణ్ (పద్మశాలి యువ నేత ), మాంగ్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంబ్లే శంకర్ మాంగ్, హైదరాబాద్ కమిటీ అధ్యక్షులు కె. సుధాకర్ మాంగ్, ఎన్. రమాకాంత్ మాంగ్, ఎస్.దిలిప్ మాంగ్, ఎస్.కైలాష్ మాంగ్, జి.పరమేశ్వర్ మాంగ్ మొదలగు ఆద్యాక్రాంతిగురు లహుజీ సాళ్వే మరియు రచయిత శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి...

## - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....





**మెదక్ /కొల్చారం మే 04(అక్షర కలం):-**

ఎక్కువ ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని మెదక్ కలెక్టర్ ప్రతిమ సింగ్ సూచించారు.భూసార పరీక్షల విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవ కార్యక్రమాలు మెదక్ జిల్లాలో పలు రైతు వేదికలలోఘనంగా జరుగుతున్నాయి.సోమవారం మెదక్ కలెక్టర్ ప్రతిమ సింగ్ కౌడిపల్లి రైతు వేదికలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటలైన కూరగాయలు, పూల మొక్కలు సాగు చేసుకోవాలని సూచించారు. కౌడిపల్లి, చేగుంట, తూప్రాన్ లో కొందరు రైతులు ఆ దిశగా సాగు చేస్తున్నారని పేర్కొన్నారు.మెదక్ జిల్లా హైదరాబాద్ కు దగ్గరలో ఉంది కనుక మార్కెట్ చేసుకోవడానికి సులువుగా ఉంటుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న “రైతు వారోత్సవాలు--2026” కార్యక్రమాన్ని జిల్లాలో మే 04 నుండి మే 09 వరకు అన్ని మండలాలు,గ్రామపంచాయతీలు, రైతు వేదికలు, క్లస్టర్ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా,ప్రజాభిమానాన్ని పొందేలా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఉత్పత్తి వ్యయాల పెరుగుదల, మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు శాస్త్రీయ పద్ధతులు అవలంబించడం అత్యవసరమని తెలిపారు. అందుకోసం రైతు వారోత్సవాల ద్వారా ప్రతి రైతుకు నేరుగా చేరుకుని, క్షేత్రస్థాయిలో సమగ్ర అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో ఒక్క రైతు కూడా మిగలకుండా కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, రైతు వేదికలను కేంద్రబిందువుగా చేసుకుని రైతులతో ముఖాముఖి సమావేశాలు, క్షేత్ర ప్రదర్శనలు, సాంకేతిక సదస్సులు, ప్రత్యక్ష శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్,స్థానిక వ్యవసాయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి మిల్లులకు తరలించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి, మే 04 అక్షర కలం:**

ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి త్వరగా మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మండలంలోని సారంగపల్లి, బొక్కలగుట్ట ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతు







సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిచిన ధాన్యాన్ని ఆరబెట్టి కేటాయించిన మిల్లులకు త్వరగా తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ బండి కుమార్ కు దక్కిన అరుదైన గౌరవం

## -నంది అవార్డు ప్రదానం చేసినమొగిలిడఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్

**అక్షర కలం /ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బండి కుమార్ కి నంది అవార్డు దక్కింది. హైదరాబాదులోని రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ లో మొగిలిడఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్వహించిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో డాక్టర్ బండి కుమార్ కి నంది అవార్డును అందజేశారు. మాజీ కార్మిక శాఖ మంత్రి, ఎమ్మెల్యే, ప్రముఖ హాస్యనటుడు, డాక్టర్ పల్లి బాబు మోహన్, తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, యిమ్మడి సిల్వర్ గ్రూపు చైర్మన్ యిమ్మడి రమేష్, వంశీ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు వంశీ రామరాజు, హైదరాబాదు బుక్ పెయిర్ అధ్యక్షులు డాక్టర్ కవి యాకూబ్, హైదరాబాద్ ఇండియన్ బ్యాంకు సీనియర్ మేనేజర్ కుంభం రమేష్, డిప్యూటీ డైరెక్టర్, అనువాద శాఖ, జి.ఏ.డి సెక్రటేరియట్ హైదరాబాద్ వెలుగు నాగార్జున, ప్రముఖ మిమిక్రీ కళాకారులు, దర్శకులు మల్లెం రమేష్, సంగీత సారథి, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయురాలు పుసులూరి శ్రీలత, నవ్వుల రాజు, ఉత్సవ కమిటీ కన్వీనర్ మొగిలి వెంకటేశ్వర్లు, ప్రముఖ భక్తిగీతాల గాయకులు నాగసాయి చేతుల మీదుగా ఆయనకు ఈ నంది అవార్డును ప్రధానం చేశారు. అనంతరం అవార్డు గ్రహీత డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ... తాను రాసిన వార్తలను గుర్తించి ఈ నంది అవార్డు ప్రదానం చేసినందుకు మొగిలిడఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్స్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

**గుర్తించిన సంస్థ -మొగిలి ఎంటర్టైన్మెంట్స్**

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు డాక్టర్ బండి కుమార్ గత 12 సంవత్సరాల నుండి వివిధ చానెళ్లు, పత్రికలకు అంకిత భావం నిస్వార్థంతో సేవలందించారు. సమాజ చైతన్యానికి, మానవతస్ఫూర్తికి జన శ్రేయస్సు కోసం సంచలనాత్మక కథనాలతో ఆయన తనవంతుగా కలిగించిన చైతన్యానికి, రగిలించిన స్ఫూర్తితో విశేషకృషి చేశాడన్నారు. సీనియర్ జర్నలిస్టుగా ఇంతకాలం తను చేసిన సేవలకు స్పందించి తమ సంస్థ ఈ సత్కారం చేసిందన్నారు. ఇది ఒక పాత్రికేయుడిగా ఆయనకు దక్కిన అరుదైన గౌరవమన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు తుళ్లూరి బ్రహ్మయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్, చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నేతలు కమతం రామకృష్ణ, కోప్పేర ఉపేందర్, రాష్ట్ర ముదిరాజ్ సేవా సంఘం చైర్మన్ కాశబోయిన అనంతరాములు, అధికారులు, జర్నలిస్ట్ మిత్రులు, ప్రజా సంఘాలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955